



# విజయభాను




విశాఖపట్నం, శనివారం 30-05-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 227 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ఆరోగ్య రంగంలో అనేక మార్పులు తెచ్చాం

- జులై 8నాటికి రాష్ట్రంలో కొత్తగా ఆరు జిల్లాల్లో ఆరోగ్యశ్రీ పైలట్ ప్రాజెక్టు అమలు
- కుష్టు రోగులకు రూ. మూడు వేలు పెన్షన్
- ఐదోరోజు మేధోమథన సదస్సులో సిఎం వైఎస్ జగన్




అమరావతి : ఈ ఏడాదికాలంలో ఆరోగ్య రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో పేదవాడికి విద్య, వైద్యం అందుబాటులో ఉండాలనే నిర్ణయాలు తీసుకున్నారని, ఆయన మరణం తర్వాత ఆ రెండూ పేదవాడికి దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చాక మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 90శాతం నెరవేర్చామని చెప్పారు.

మన పాలన-మీ సూచన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ, ఆసుపత్రుల్లో? నాడు- నేడుపై తాడేపల్లిలోని క్యాంపు ఆఫీస్‌లో సీఎం వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శ్రీ, 104.. 108ల ఆధునికీకరణ, వాహనాల సంఖ్య పెంపుపై ఆయన చర్చించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. " ఆరోగ్యశ్రీ పరిధిని రూ.5 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి వర్తింపజేశాం. 1.42 కోట్ల మందిని ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చాం. 2 వేల జబ్బులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెస్తూ.. జులై 8 నుంచి మరో 6 జిల్లాలో అమలు చేస్తాం. నవంబర్ 8 నుంచి మిగిలిన జిల్లాల్లో కూడా అమలు చేస్తాం. క్యాన్సర్ రోగాన్ని కూడా ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చాం. స్పీచ్ థెరపీని కూడా ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చాం. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవల కోసం.. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాల్లో కూడా ఆరోగ్యశ్రీని అమలు చేస్తున్నాం. నెట్‌వర్క్ ఆస్పత్రులకు గత ప్రభుత్వం పెట్టిన ఆరోగ్యశ్రీ బకాయిలను కూడా చెల్లించా"మని పేర్కొన్నారు.

**నెట్‌వర్క్ ఆస్పత్రులకు గ్రేడింగ్**

నెట్‌వర్క్ ఆస్పత్రులకు గ్రేడింగ్ ఇచ్చాం. బి గ్రేడ్‌లో ఉన్న ఆస్పత్రులు 6 నెలల్లో అన్ని వసతులు సమకూర్చుకోవాలి. 9 రకాల దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి పింఛన్ 3వేల నుంచి 10 వేలకు పెంచాం. 1.33 లక్షల మందికి క్యూఆర్ కోడ్ కలిగిన ఆరోగ్యశ్రీ కార్డులిచ్చాం. మరో రెండువారాల్లో మిగిలినవారికి కూడా ఆరోగ్యశ్రీ కార్డులిస్తాం. ప్రభుత్వాస్పత్రుల్లో ఇచ్చే మందుల సంఖ్యను 230 నుంచి 500లకు పెంచాం. మందులను కూడా డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలకు అనుగుణంగా అందిస్తున్నాం. ప్రభుత్వాస్పత్రికి ధైర్యంగా వెళ్లేలా ఆధునికీకరిస్తున్నాం. 70 లక్షల మంది విద్యార్థులకు కంటివెలుగు పరీక్షలు నిర్వహించాం. లక్షా 29వేల

తరువాయి 2లో..






# అనుమతులు రాగానే బస్సులు నడుపుతాం



విజయవాడ: నడిచి వెళ్లే వలస కూలీల తరలింపుపై సుప్రీంకోర్టు ఆదేశాలు అందాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోవిడ్ టాస్క్‌ఫోర్స్ అధికారి కృష్ణబాబు అన్నారు. నడిచి వెళ్లే వలస కూలీలను ఆపి.. షెల్టర్లకు పంపిస్తున్నామని చెప్పారు. వారికి కౌన్సిలింగ్ చేసి బస్సుల్లో, రైళ్లల్లో స్వస్థలాకు తరలిస్తున్నామన్నారు. ఆయన మీడియాతో శుక్రవారం మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాలకు చెందిన 17,273 మందిని ఆయా ప్రాంతాలకు చేరవేశాం. వలస కూలీల కోసం 75 రైళ్లను వివిధ రాష్ట్రాలకు నడిపాం. మొత్తంగా 86 వేల 883 మంది వలస కూలీలను స్వస్థలాలకు పంపించాం. ఈరోజు మూడు రైళ్లు వెళ్తాయి. రాబోయే రోజుల్లో రెండు లేదా 3 రైళ్లు నడుపుతాం. వలస కూలీలందరినీ స్వస్థలాలకు పంపిస్తాం.

ఇప్పటి వరకు 10 విమానాల ద్వారా 1535 మంది విదేశాలు, పక్క రాష్ట్రాల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చారు. జూన్ 1 తర్వాత కేంద్రం మార్గదర్శకాలను బట్టి మరిన్ని చర్యలు తీసుకుంటాం. వచ్చే నెల 1 తర్వాత 28 రైళ్లు రాష్ట్రం మీదుగా వస్తున్నాయి. ఆటోలు 1+2, కార్లు 1+3, మినీ వ్యాన్లు 50 శాతం ప్రయాణికులను చేరవేసేందుకు అనుమతి ఇస్తున్నాం. హైదరాబాద్ నుంచి వచ్చే వారిని తీసుకువచ్చేందుకు తెలంగాణ నుంచి అనుమతి లేదు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు ప్రభుత్వాల నుంచి అనుమతి రాగానే బస్సులు నడుపుతాం. రాష్ట్రంలో 25 శాతం ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి. బస్సు ప్రయాణానికి రెస్పాన్స్ అంతగా లేదు. ఆర్టీసీ బస్సుల్లో 45 శాతం ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్) వస్తోంది.

# నేటి వరకే చేపల వేట నిషేధం

## మత్స్యశాఖ జెడి



శ్రీకాకుళం :చేపల వేట నిషేధ కాలాన్ని కేంద్ర ప్రభుత్వం 47 రోజులకు తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసారని మత్స్యశాఖ సంయుక్త సంచాలకులకు డా.వి.వి.కృష్ణమూర్తి అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేస్తూ ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు చేపల వేట నిషేదం అమలులో ఉందని అయితే కోవిడ్ - 19 కారణంగా మత్స్యకారుల జీవన భృతిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం వేట నిషేధ కాలంను 61 రోజుల నుండి 47 రోజులకు తగ్గించారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న వేట నిషేధ కాలం మే 31 వరకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొంటూ ప్రభుత్వం జి.ఓ ఆర్.టి 97, తేదీ.29.5.2020 ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# ఆరోగ్య రంగంలో అనేక మార్పులు తెచ్చాం

విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ చేశాం. రాబోయే రోజుల్లో 46వేల మంది విద్యార్థులకు శస్త్ర చికిత్సలు చేయిస్తాం. రెండో విడతలో అవ్వా, తాతలకు కంటి పరీక్షలు నిర్వహిస్తాం. దివ్యాంగులు సదర్ సర్టిఫికెట్ కోసం గతంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు.. ఇప్పుడు వెంటనే సర్టిఫికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకున్నాం.

**ఆస్పత్రుల రూపురేఖలు మార్చేలా "నాడు-నేడు"**

ఆస్పత్రుల రూపురేఖలు మార్చేలా "నాడు-నేడు" చేపట్టాం. కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వాస్పత్రులను ఆధునీకరిస్తున్నాం. కొత్తగా మరో 16 టీచింగ్ ఆస్పత్రులతోపాటు... ఐటీడీఏ పరిధిలో 7 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను ఏర్పాటు చేస్తున్నాం. గ్రామాల్లో విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేయబోతున్నాం. 24 గంటలు వైద్యసహాయం అందుబాటులో ఉండేలా విలేజ్ క్లినిక్‌లు. రూ.2,600 కోట్లతో విలేజ్, వార్డు క్లినిక్‌లు. రూ.671 కోట్లతో పీహెచ్‌సీలను కూడా ఆధునీకరిస్తున్నాం. జులై 1 నుంచి 1060 కొత్త 104, 108 అంబులెన్స్‌లను ప్రారంభిస్తాం. ఆరోగ్య సమస్యలపై 14410పై టెలీమెడిసిన్‌ను అందుబాటులోకి తెచ్చాం. వైద్యులు సూచించే మందులను కూడా డోర్‌డెలివరీ చేసేలా చర్యలు. ఇంటివద్దకే వైద్యం అందించేలా ప్రతి పీహెచ్‌సీకి ఒక బైక్‌ను అందుబాటులో ఉంచుతాం. 9,712 మంది వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బందిని కొత్తగా నియమిస్తున్నాం.

***కరోనా నియంత్రణ చర్యల్లో ఏపీ అగ్రస్థానం***

కరోనా కట్టడికి యుద్ధప్రాతిపదికన అడుగులు వేశాం. 70 రోజుల్లోనే 13 జిల్లాల్లో ల్యాబ్‌లను అందుబాటులోకి తెచ్చాం. రోజుకు 11వేల పరీక్షలు నిర్వహించే సామర్థ్యాన్ని పెంచుకున్నాం. మిలియన్‌కు 6,627 పరీక్షలు చేస్తూ.. దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాం. దేశంలో పాజిటివిటీ రేటు 4.71శాతం కాగా.. ఏపీలో 0.97 మాత్రమే. దేశంలో రికవరి రేటు 42.75 శాతం కాగా.. ఏపీలో 65.49 శాతం. దేశంలో మరణాల రేటు 2.86 శాతం కాగా.. ఏపీలో 1.82శాతం. కరోనా నియంత్రణ చర్యల్లో దేశంలోనే మనం అగ్రస్థానంలో ఉన్నాం. కరోనా రోగులను వివక్షతతో చూడాల్సిన అవసరం లేదు. ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. రాష్ట్రస్థాయిలో 5 కోవిడ్ ఆస్పత్రులను ఏర్పాటు చేశాం. 65 జిల్లాస్థాయి ఆస్పత్రులను కూడా అందుబాటులోకి తెచ్చాం..

# రైతాంగానికి స్వర్ణ యుగం

## - సభాపతి తమ్మినేని



శ్రీకాకుళం : రైతు భరోసా కేంద్రాలు (ఆర్.బి.కె) రైతుకు బాసటగా నిలుస్తాయని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. రైతు భరోసా కేంద్రాల ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆమదాలవలస మండలం తొగారాంలో ఆర్ బికెను సభాపతి సీతారాం ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ వ్యవస్థలో రైతు భరోసా కేంద్రాలు విప్లవాత్మక మార్పులు తీసుకువస్తాయన్నారు. రైతు భరోసా కేంద్రాల వలన రైతులకు జవాబుదారీ వ్యవస్థ ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రతి సచివాలయం వద్ద ఒక రైతు భరోసా కేంద్రం ఏర్పాటు జరిగిందని, వై యస్ ఆర్ క్లినిక్ లు ఏర్పాటు కానున్నాయని చెప్పారు. రాష్ట్రంలో 10641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పంట వేసినప్పటి నుండి పంట విక్రయించే వరకు అన్ని రకాలుగా ఆర్ బికే లు సహాయ పడతాయని వివరించారు. రైతు శిక్షణా కేంద్రంగా పనిచేయడంతోపాటు ప్రభుత్వం ధ్రువీకరణ చేసిన విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు సరఫరా చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలుగా,పంట నిల్వ, గ్రేడింగ్, పేకింగ్ ఏర్పాటు చేసే యంత్రాంగంగా, మార్కెట్లకు పంటలను తరలించే రవాణా వ్యవస్థ ఏర్పాటులోను, మార్కెట్ ఇంటిలిజెన్సు రియల్ టైమ్ మార్కెట్ ధరలు, కొనుగోలు కేంద్రాల సమాచారాన్ని అందించే యంత్రాంగంగా పని చేస్తుందన్నారు. వాతావరణ సమాచారం, చీడపీడల సమాచారం అందించడంతోపాటు భూ రికార్డులను, రైతు భరోసా కార్డులను రైతులకు అందించడం, బ్యాంకింగు కరస్పాండెంట్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం, జనాతా బజార్ల ఏర్పటు వంటి ప్రక్రియలు ఇందులో భాగంగా జరుగుతాయని తెలిపారు. కోల్డు స్టోరేజి వ్యవస్థలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కియాస్క్ ల ద్వారా సమాచారం పంపితే తిరిగి ఆ సమాచారం రైతుకు చేరుతుందని చెప్పారు. రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు చారిత్రాత్మకమైనదని, సాటిలేనిదని సీతారాం అన్నారు. ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినప్పటికి గ్రామాల్లో సరైన వ్యవస్థ లేకపోవడంతో రైతులకు అందటం లేదని రైతు భరోసా కేంద్రాల వలన పరిజ్ఞానం రైతులకు అందుతుందని అన్నారు. రైతాంగానికి స్వర్ణయుగమని అన్నారు. చిరుధాన్యాలకు కూడా మద్దతు ధర ప్రకటించిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వమని అన్నారు. జిల్లాలో రూ.9.70 కోట్లతో అన్ని నియోజకవర్గంలో సమీకృత లాబ్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. సియంఏపిపి (కాన్ఫిడెన్షియల్ మోనిటరింగ్ ఆఫ్ అగ్రికల్చర్ ప్రైసెస్ అండ్ ప్రొక్యూ ర్మెంట్) ద్వారా అన్ని విషయాలు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల వలన పారదర్శకంగా వ్యవస్థ మారుతుందని చెప్పారు. జిల్లాలో మొత్తం 820 ఆర్ బికెలు ఏర్పాటు చేయడం జరిగిందని సభాపతి తెలిపారు. ఆమదాలవలస నియోజకవర్గంలో 76 కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో ఆమదాలవలస మండలంలో 19, సరుబుజ్జిలిలో 14, పొందూరులో 27, బూర్జలో 16 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రాల ద్వారా జిల్లాలో 73500 క్వింటాల వివిధ విత్తనాలు పంపిణీ జరుగుతుందని అన్నారు. రైతు భరోసా క్రింద జిల్లాలో 2020-21 సంవత్సరానికి 363912 మంది రైతులకు మొదటి విడతగా రూ.272.91 కోట్లు పంపిణీ చేయగా ఆమదాలవలస నియోజకవర్గం పరిధిలో 32,058 మంది రైతులకు రూ.26.27 కోట్లు అందిందని వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న మంచి పనికి మద్ధతు ఇద్దామని, అడుగులో అడుగు వేద్దామని పిలుపునిచ్చారు. ముఖ్య మంత్రి జగన్ గొప్ప పరిపాలనాదక్షుడని, మనసు పెట్టి ఆలోచించే వ్యక్తి అన్నారు.



ఈ సందర్భంగా ఉద్యాన పంటల పై రూపొందించిన పుస్తకాలను, కరపత్రాలను, సభాపతి ఆవిష్కరించారు. కృషి విజ్ఞాన కేంద్రం రూపొందించిన పోస్టర్ ను విడుదల చేసారు. రైతులు 1800 425 3141 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి పంటల వివరాలు పొందవచ్చు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె నివాస్, ఉద్యానవన శాఖ సహాయ సంచాలకులు పి.లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషనర్ ఆర్డినెన్స్ రద్దు

**తదనుగుణ జీఓలు కూడా..**

**నిమ్మగడ్డ పదవీ కాలాన్ని పునరుద్ధరించండి**

**పదవీకాలం ముగిసే వరకు అతన్ని కొనసాగనివ్వండి.. హైకోర్టు ధర్మాసనం తీర్పు**

**తీర్పు అమలు నిలిపివేతకు ప్రభుత్వ పిటిషన్**



అమరావతి: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పదవీ కాలాన్ని, సర్వీసు నిబంధనలను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్స్‌ను హైకోర్టు రద్దుచేసింది. అలాగే, రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి. కనగరాజ్‌ను నియమిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను కూడా రద్దుచేసింది. నిమ్మగడ్డ రమేశ్‌ను ఎన్నికల కమిషనర్‌గా పునరుద్ధరిస్తూ కూడా హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. పదవీ కాలం పూర్తయ్యే వరకు రమేశ్‌ను ఎన్నికల కమిషనర్‌గా కొనసాగనివ్వాలని చెప్పింది. ఏపీ పంచాయతీరాజ్ చట్టం 1994లోని సెక్షన్ 200 ప్రకారం నియమితులైన ఎన్నికల కమిషనర్ మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పొరేషన్ల అన్ని ఎన్నికల నిర్వహణ పర్యవేక్షణ, ఓటర్ల జాబితా తయారీపై నియంత్రణ, మార్గదర్శకత్వం చేయజాలరని హైకోర్టు స్పష్టంచేసింది. అలాగే, పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 2 (39), సెక్షన్ 2(40), సెక్షన్ 200లోని నిబంధనలను ప్రభుత్వం ఓసారి పున:పరిశీలన చేయాలని, వీటి విషయంలో రాజ్యాంగ స్ఫూర్తికి లోబడి వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని తేల్చి చెప్పింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ జితేంద్రకుమార్ మహేశ్వరి, న్యాయమూర్తి జస్టిస్ మల్లవోలు సత్యనారాయణమూర్తిలతో కూడిన ధర్మాసనం శుక్రవారం తీర్పునిచ్చింది.

ఎన్నికల సంస్కరణల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్, తదనుగుణ జీఓలను సవాలుచేస్తూ నిమ్మగడ్డ రమేశ్, కామినేని శ్రీనివాస్, వడ్డే శోభనాద్రీశ్వరరావులతో పాటు మరికొందరు వేర్వేరుగా 13 పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన సీజే నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం 332 పేజీల తీర్పు వెలువరించింది. ఈ ఆర్డినెన్స్, జీఓలు రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగాలేవని పేర్కొంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పదవీ కాలం సర్వీసు నిబంధనల్లో భాగం కాదని.. ఆర్డినెన్స్ ద్వారా దానిని కుదించే అధికారం ప్రభుత్వానికి లేదని తేల్చిచెప్పింది. ఆర్డినెన్స్ తీసుకొచ్చేంత అత్యవసర పరిస్థితులేవీ లేవని.. ఎన్నికల కమిషనర్ తొలగింపు ప్రక్రియను రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశించిందని హైకోర్టు గుర్తుచేసింది.

ఆర్డినెన్స్ జారీచేసే అధికారం గవర్నర్‌కు ఉందని.. అయితే, ప్రస్తుత కేసులో జారీచేసిన ఆర్డినెన్స్ మాత్రం రాజ్యాంగానికి అనుగుణంగా లేదని ధర్మాసనం పేర్కొంది. సర్వీసు నిబంధనలు పదవీ కాలాన్ని నిర్ణయించే అధికారం మాత్రమే ప్రభుత్వానికి ఉందని హైకోర్టు స్పష్టంచేసింది. అయితే,ఎస్ఈసీ నియామకానికి సంబంధించిన ప్రతిపాదనలు, అర్హతలను నిర్ణయించి మంత్రిమండలి సిఫార్సుల మేరకు ఆర్డినెన్స్ ద్వారా నియమించే అధికారం రాష్ట్ర శాసన వ్యవస్థకు లేదని చెప్పింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను నియమించే విచాక్షణాధికారం రాజ్యాంగంలోని అధికరణ 243కే (1) ప్రకారం గవర్నర్‌కు ఉందని తెలిపింది.

సుప్రీంకోర్టుకెళ్తాం.. తీర్పు అమలును నిలిపేయండి

ఇదిలా ఉంటే.. సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు వీలుగా ఈ తీర్పు అమలును నిలిపేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ధర్మాసనం ముందు ఓ అనుబంధ పిటిషన్ దాఖలు చేసింది. ఈ తీర్పు అమలును నిలుపుదల చేయని పక్షంలో తమ న్యాయ ప్రయోజనాలు దెబ్బతింటాయని ప్రభుత్వం ఆ పిటిషన్‌లో పేర్కొంది. వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా ధర్మాసనం ఈ తీర్పు వెలువరించిన వెంటనే, తీర్పు అమలుపై స్టే గురించి అడ్వకేట్ జనరల్ ప్రసావించేందుకు సిద్ధమవుతుండగా, వెబ్ కాన్ఫరెన్స్ కనెక్షన్ కట్ అయిందని తెలిపింది. ఈలోపు ధర్మాసనం తన కోర్టు ప్రొసీడింగ్స్‌ను ముగించిందని పేర్కొంది. సీపీసీ నిబంధనల ప్రకారం తీర్పు అమలుపై స్టే విధించే అధికారం న్యాయస్థానానికి ఉందని ప్రభుత్వం తెలిపింది. ఈ పిటిషన్‌ను ధర్మాసనం పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంది.

**ఎస్ఈసీగా రమేష్‌కుమార్ బాధ్యతలు**

రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా తాను తిరిగి బాధ్యతల్లో చేరినట్లు పేర్కొంటూ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ హోదాలో శుక్రవారం సాయంత్రం సర్కులర్ జారీ చేశారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి



శ్రీకాకుళం :ఇది ప్రజా ప్రభుత్వం. ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకుని వారిని అన్ని విధాలా ఆదుకోవడానికే వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర రహదారులు భవనాల శాఖామాత్యులు ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. మంత్రి మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అని, వారి అభివృద్ధి కోసమే నిరంతరం ఆయన తపన పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా అమ్మఒడి కార్యక్రమం, జగనన్నవిద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాలు వీటికి మచ్చుతునక అన్నారు. బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని గ్రామ సచివాలయాల ద్వారా నిజం చేసారన్నారు. ప్రజలకు అన్ని రకాల సేవలను గ్రామాలలో గడప గడపకు అందిస్తున్నారని తెలిపారు. మహిళల పట్ల ముఖ్యమంత్రికి ఎన లేని గౌరవం వుందని దిశ చట్టం, 50 శాతం రిజర్వేషన్లు వంటిని ఇందుకు తార్కాణమన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్నదాతకు అన్నీ అందుబాటులోకి తీసుకురావడం సంతోషదాయకమన్నారు. వై.ఎస్.ఆర్ క్లినిక్ లు ఏర్పాటు ద్వారా ఆరోగ్యాన్ని ప్రజలకు మరింత చేరువకు చేర్చనున్నారని తెలిపారు. నిబద్ధతగల, నిజాయితీపరుడైన ముఖ్యమంత్రి అమలు చేస్తున్న కార్యక్రమాల పట్ల ప్రజలు అత్యంత ఆనందంతో వున్నారని మంత్రి తెలిపారు.

# పౌర సేవలు సత్వరమే అందించండి

## నగరపాలక సంస్థ కమీషనర్ పల్లి నల్లనయ్య



శ్రీకాకుళం : వార్డు సచివాలయాల్లో ఏర్పాటుచేసిన పౌర సేవలను ప్రజలకు సత్వరమే అందించాలని శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమీషనర్ పల్లి నల్లనయ్య వార్డు సచివాలయ అధికారులు(సిబ్బంది)ని ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో వార్డు సచివాలయాల అధికారుల సర్వీసులపై శిక్షణ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కావలసిన అవసరాలను సత్వరమే పరిష్కారం కావాలనే ఉద్దేశ్యంతో వార్డు , గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసిందని చెప్పారు. అందులో వివిధ శాఖలకు చెందిన 10 మంది అధికారులను నియమించిన సంగతిని ఆయన గుర్తుచేసారు. వార్డు సచివాలయాల అధికారులు పౌరులు సమర్పించిన ఆర్జీలపై సత్వరమే పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. అపుడే ప్రభుత్వం అనుకున్న లక్ష్యాలను సాధించినట్లు అవుతుందని, తద్వారా జిల్లాకు మంచిపేరు వస్తుందని అన్నారు. మీ-సేవ మరియు ఇతర సేవలను ప్రభుత్వం వార్డు సచివాలయాల ముంగిటకే తెచ్చిందని, దాన్ని సద్వినియోగం చేయాలని కోరారు. ఆర్జీదారుల సమస్యలను నిర్ధేశిత గడువులోగా పరిష్కారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం సచివాలయాలకు కేటాయించిన 15 రకాల సేవలు సత్వరమే పౌరులకు అందించాలని, అందుకు ఈ శిక్షణా కార్యక్రమం చక్కని వేదికని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణ ద్వారా ప్రభుత్వ సేవలు ఏ విధంగా అందించాలనే విషయాలను సచివాలయ అధికారులు క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు. అలాగే మీ సచివాలయంలోని మిగిలిన సిబ్బందికి వీటిపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి పౌరులకు మంచిసేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. తొలుత పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వార్డు సచివాలయాల అధికారులు అందించాల్సిన పౌర సేవల సర్వీసులపై అవగాహన కల్పించారు.

ఈ సమావేశంలో ఇ-డిస్ట్రిక్ట్ మేనేజర్ పి.ఇంద్రశేఖర్, మాస్టర్ ట్రైనీలు డి.పి.ఎం కిరణ్ బాబు, ఏ.డి.పి.ఎం జి.కిశోర్, వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 6వరోజు గడప గడపకి కోడి గుడ్లు మరియు కాయకూరలు పంపిణీ

**పంపిణీ చేసిన 50వవార్డు కార్పొరేటర్ అభ్యర్థి వావిలపల్లి**



మాధవధార : మాధవధార మరియు పరిసర ప్రాంతాల్లో 500 కుటుంబాల, ఈ కరోనా సమయంలో వారి యొక్క కరోనా వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి ఇంటికి 12 గుడ్లను మరియు కాయకూరలు పంపిణీ చేసే కార్యక్రమం మన 50వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి వావిలపల్లి ప్రసాద్ చేతుల మీదగా లిప్రతి ఇంటింటికి వెళ్లి గుడ్లను మరియు కాయకూరలు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టడం జరిగిందిలి, ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షురాలు పప్పల సునీత, బగాతి విజయ్ ,కె. కె. విశ్వానాధరాజు గారు,కనమటి రఘు ,బమ్మిడి మురళి గారు,ఎం.లక్ష్మి గారు,సనపల(చిన్న) వెంకటరావు, పేడాడ సత్యనారాయణ, సీపాన రాము ,కె.వేణు, పోన్నాడ రాంబాబు, బగాతి. సందీప్, సనపల.సందీప్, వెంకటరమణ, సాగర్ (విజయ్),ఎండ.నిరంజన్ మెట్ట.రవి,కూన. సంతోష్,తాత బాబు,పూజారి రాము,పేడాడ పృథ్వీ,శ్రీనివాస్ రెడ్డి,హేమ,సురేష్, మాళతి, సుమతి,సరస, మరియు గ్రామపెద్దలు, బూత్ కమిటీ మెంబెర్స్ పాల్గొనడం జరిగింది.

## రెల్లివేధిలో క్వారంటైన్ నుంచి వచ్చిన వారిని స్వయంగా కలిసి 10కేజీల రైస్ బాగ్‌ను అందజేసిన వంశీ



మద్దిలపాలెం : ఇటీవల చినవాల్తేర్ రెల్లివీధి లో పారిశుద్ధ్య కార్మికులు కు కరోనా పాజిటివ్ రావడంతో చుట్టుప్రక్కల ఉన్నవారిని 34 మందిని క్వారంటైన్ లో చేర్చిన అనంతరం అందరికి టెస్టుల్లో నెగిటివ్ రావడం వారిని తిరిగి పంపడం జరిగింది. వైసీపీ నగర అధ్యక్షులు లివంశీకృష్ణ శ్రీనివాస్ వారు లిక్వారెంటైన్‌లి లో చేర్చిన దగ్గర నుంచి వారిని స్వయంగా కలసి అధికారులు తో మాట్లాడి , టెస్టులు చేయించి వారికి ఇబ్బందులు కలగకుండా చూసిన విషయం తెలిసిందే. క్వారెంటైన్ లో ఉండడం వలన వారికి ఆర్థికంగా తమ వంతుగా వారికి ఈరోజు 10కేజీల రైస్‌ను, పాల ప్యాకేట్స్ ను స్వయంగా రెల్లివీధి వెళ్లి అందజేయడం జరిగింది. వార్డ్ లో ప్రతి ఇంటికివెళ్లిలి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి , వారికి భరోసాను కల్పించారు. కుటుంబ సభ్యులు కన్నా ఎంతో ఆప్యాయంగా చేసుకున్న వంశీకి ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు, యువకులు, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఏపీ టూరిజంలో హోం డెలివరీ పోస్టర్ ఆవిష్కరించిన

### రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : ఏపీ టూరిజంలో హోం డెలివరీ పోస్టర్ ను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు శుక్రవారం ఆవిష్కరించారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనాలను హోం డెలివరీ కౌంటర్లను ప్రారంభించినట్లు చెప్పారు. హరిత బీచ్ రిసార్ట్, రుషికొండలో కాంటాక్ట్ నం.9705173600, హరిత హోటల్, అప్పూఘర్, కంటాక్ట్ నం.9705173100 పార్శిల్స్ కావలసిన వారు పై ఫోన్ నంబర్లను కంటాక్ట్ చేయాలన్నారు. ఈ సమావేశంలో అరకు పార్లమెంటు సభ్యులు జి. మాధవి, శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, అదీప్ రాజ్, చెట్టి ఫాల్గుణ, జిల్లా జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు, డిసిసిబి చైర్మన్ సుకుమార వర్మ, ఎ.పి. టూరిజం డివిజనల్ మేనేజర్ ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నగరి ఎమ్మెల్యే కార్యాలయం నందు నగరి, పుత్తూరు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఉద్యోగులు 27 మందికి నిత్యవసర వస్తువులైన బియ్యం 10 కిలోలు, కందిపప్పు ఒక కిలో, నూనె ఒక లీటరు, కోడిగుడ్లు 30, అరటి పండ్లు ఒక డజను. కూరగాయలు 5 రకాలు మరియు సొరకాయ మొదలైనవి ఎమ్మెల్యే ఆర్కే రోజా అందజేశారు.

## 42వ వార్డు తెలుగుదేశం ముఖ్య నాయకులు, 100 మంది కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక




అక్కయ్యపాలెం :గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా 42వ వార్డు అభ్యర్థి ఆళ్ళ లీలావతి,శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ కలయిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజక వర్గ సమన్వయకర్త. కె కె రాజు పాల్గొన్నారు. జననేత లిశ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పధకాలకు ఆకర్షితులై వార్డులో తెలుగుదేశం పార్టీకి చెందిన ముఖ్య నాయకులు జిల్లా కార్యదర్శి గట్టుపల్లి మాలతి . వార్డు టీడీపీ యూత్ ప్రెసిడెంట్ పిల్లా గణేష్ మరియు 100 మంది టీడీపీ కార్యకర్తలు, కె.కె.రాజు, ఆళ్ళ శ్రీను ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు జుబేర్, మాజీ కార్పరేటర్ బులుసు జగదీష్. బాణాల శ్రీనివాస్, షరీఫ్, వార్డు కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల హృదయాలను దోచుకుంది

### శాసన సభాపతి తమ్మినేని సీతారాం



శ్రీకాకుళం : వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల హృదయాలను దోచుకుందని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. శుక్ర వారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కరుణారస ప్రభుత్వం అన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రభుత్వం బాలలు హృదయాలను దోచుకుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ముఖ్య మంత్రి జగన్ ను సొంత మనిషిగా గుర్తిస్తున్నారని, కుటుంబ సభ్యునిగా చూసు కుంటున్నారని చెప్పారు. ఎన్నికలో మ్యానిఫెస్టో లో చెప్పిన హామీలే కాకుండా చెప్పని హామీలు కూడా సి.యం చేసి చూపించారని అన్నారు. రాష్ట్రంలో గ్రామ సచివాలయాలు, వాలంటీరు వ్యవస్థ, దిశ చట్టం విప్లవాత్మకమైన మార్పులు అని ఈ అంశాలను మిగిలిన రాష్ట్రాలు అనుసరిస్తూ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నాయని వివరించారు. వాలంటీరు, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు దగ్గరగా ప్రభుత్వం ఉందని, ఏ సమాచారం అయన క్షణాల్లో చేరుతుందని చెప్పారు.

పాలన వేగంగా సాగుతోందని, దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి వేగాన్ని ప్రభుత్వ యంత్రాంగం అందు కోవాలని అన్నారు.

నిర్మాణాత్మక పాలనతో అన్నివర్గాలను సంతృప్తి పరిచారని పేర్కొన్నారు. రైతు భరోసా పథకం రైతుల పాలిట వరమని, రైతు భరోసా కేంద్రాలు గ్రామాల్లో సమూల మార్పు తీసుకు వస్తుందని అన్నారు. సమగ్ర విజ్ఞానదాయనిగా భరోసా కేంద్రాలు వెలుస్తున్నాయని చెప్పారు. రైతుకు కాలసిన ప్రతి అంశంపై సమగ్రమై సమాచారం లభిస్తుందని, రైతుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, భూసార పరీక్షలు, ఏ నేలలో ఏ పంటలు వేయాలి తదితర అంశాలతోపాటు పంటల దిగుబడి, మార్కెటింగు వంటి వ్యవస్థలను అనుసంధానం చేస్తూ రైతుకు గిట్టు బాటు ధర వచ్చేందుకు కృషి చేయడం జరుగుతోందని వివరించారు.

వై.యస్.ఆర్ క్లినిక్ లను ఏర్పాటు చేస్తూ ప్రజలకు ఆరోగ్య అవసరాలను దరికి చేరుస్తున్నారని తెలిపారు.

# జిల్లాలో పాడేరు, అనకాపల్లిలలో వైద్య కళాశాలలు ఏర్పాటు

## - ప్రతి పార్లమెంటు నియోజక వర్గానికి ఒక వైద్య కళాశాల

## - రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వెల్లడి



విశాఖపట్నం : ప్రతి పార్లమెంటు నియోజక వర్గానికి ఒక వైద్య కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వెల్లడించారు. ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం అయిన సందర్భంగా 5వ రోజు వైద్య ఆరోగ్యం, పర్యాటకం, తదితర శాఖలపై ఇంత వరకు జరిగిన అభివృద్ధి, రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై శుక్రవారం విఎంఆర్డిఎలో ఆయన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. 13 జిల్లాల్లో ఆల్కాహాల్ అండ్ డ్రగ్ డి-ఎడిక్షన్ కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, జిల్లాలోని కె.జి.హెచ్.లో ఈ కేంద్రాన్ని తనతో పాటు జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నట్లు చెప్పారు. వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆరోగ్య శ్రీ ఫథకం కింద 40 వేల మంది లబ్ధి పొందారని, 100 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఆరోగ్య శ్రీ చికిత్స తర్వాత కూడా నెలకు 5 వేల రూపాయలు పేషెంట్లకు ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. కేన్సర్ చికిత్స కింద 171 మంది పేషెంట్లకు 86 లక్షల 67 వేల 180 రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, ఇందులో 4గురు పేషెంట్లకు 29 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. నవరత్నాలలో భాగంగా ప్రభుత్వం అందరికీ ఆరోగ్యం కింద డా. వై.యస్.ఆర్. ఆరోగ్య శ్రీ ద్వారా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై లలోని 130 ఆసుపత్రులలో వైద్యం చేయించుకొనే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందని, డయాలసిస్ చేసుకుంటున్న కిడ్నీ పేషెంట్లకు పెన్షన్ కింద నెలకు 10 వేల రూపాయలను ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, జిల్లాలో 748 మందికి లబ్దిదారులకు పెన్షన్ అందుతుందని చెప్పారు. ఆశా వర్కర్లుకు పారితోషకం 3000 రూపాయలు నుండి 10 వేల రూపాయలకు ప్రభుత్వం పెంచిందన్నారు. 1258 మంది గ్రేడ్-3 ఎ.ఎన్.ఎం.లను గ్రామ మరియు వార్డు సచివాలయాల ఉద్యోగులుగా నియమించడమైనదని, ఇందులో గ్రామాల్లో 526 మంది, గిరిజన ప్రాంతంలో 212 మంది, పట్టణ పరిధిలో 520 మంది ఉన్నట్లు తెలిపారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు వైద్య సేవల కోసం వివిధ ప్రాంతాల నుండి 108 అంబులెన్స్ లు ద్వారా పేషెంట్లను ఆసుపత్రులకు తరలించేందుకు జిల్లాలో 41 అంబులెన్స్ లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో 104 మొబైల్ మెడికల్ యూనిట్స్ 27 ఉండగా 1410 గ్రామాలకు వెళ్లి 16 లక్షల 31 వేల 897 మందికి వైద్య సేవలు అందించడమైనదని చెప్పారు. కోవిడ్-19 నేపథ్యంలో 1000 మంది వైద్య సిబ్బంది గత 3 నెలల నుండి ప్రజలు ఇబ్బంది పడకుండా వైద్య సేవలు అందిస్తున్నందుకు మంత్రి వారిని అభినందించారు. జిల్లాలో మొత్తం కోవిడ్-19 పాజిటివ్ కేసులు 105 ఉండగా, చికిత్స తీసుకొని ఆరోగ్యంగా ఉన్న 66 మందిని డిస్చార్జ్ చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్న వారు 38 మంది ఉన్నారని, మరణించిన వారు ఒకరు ఉన్నట్లు ఆయన వివరించారు. జిల్లాలో కోవిడ్-19 నేపథ్యంలో 2 వేల వంది వివిధ సేవలందించినందుకు ప్రభుత్వం తరఫున వారిని అభినందిస్తున్నట్లు చెప్పారు. కోవిడ్-19 కేసులకు వైద్యం అందించే వైద్యులకు, సిబ్బందికి రక్షణ సామగ్రి అందుబాటులో ఉన్నాయని చెప్పారు. పాడేరులో రక్త నిల్వ కేంద్రాన్ని 75 లక్షల 25 వేల 246 రూపాయల నిధులతో ఏర్పాటు చేయడమైనదని, ఆల్కాహాల్ అండ్ డ్రగ్ డీ ఎడిక్షన్ కేంద్రాన్ని పాడేరులో 22 లక్షల 36 వేల 320 రూపాయలతో ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.

పాడేరులో వైద్య కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్వర్వలు జారీ చేసిందని, 35 ఎకరాలలో ఈ కళాశాల ఏర్పాటు చేసి గిరిజన ప్రాంతంలోని ప్రజలకు వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. అనకాపల్లిలో కూడా వైద్య కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. 2,280 కోట్ల రూపాయలతో పాడేరు, అనకాపల్లి వైద్య కళాశాలు నిర్మాణం మరియు బోధనాసుపత్రులు, పి.హెచ్.సి., సి.హెచ్.సి.లను నిర్మించనున్నట్లు వెల్లడించారు. పార్లమెంటుకో వైద్య కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

జిల్లాలోని పి.హెచ్.సి., సి.హెచ్.సి., సబ్ సెంటర్లలో 240 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలందించాలని ముఖ్యమంత్రి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉందన్నారు. ఈ సమావేశంలో అరకు పార్లమెంటు సభ్యులు జి. మాధవి, శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, అదీప్ రాజ్, చెట్టి ఫాల్గుణ, జిల్లా జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు, డిసిసిబి చైర్మన్ సుకుమార వర్మ,ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. పి.వి. సుధాకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. తిరుపతిరావు డిసిహెచ్ కో ఆర్డినేటర్ డా. నాయక్ పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సమన్వయంతోనే పునరుజ్జీవనం

కరోనా నియంత్రణలో భాగంగా దేశంలో కొనసాగుతున్న లాక్‌డౌన్ చివరి రోజుల కు చేరుకున్నది. ఏది ఎలా ఉన్నా లాక్‌డౌన్ ఫలితంగా కరోనా కేసుల సంఖ్యను గణనీయంగా తగ్గించగలిగాం. కానీ, ఆరోగ్య వ్యవస్థలో అవసరమైన మేరకు సామర్థ్యాలు సంతరించుకున్నామా అన్నది చర్చనీయాంశమే. అయితే ఒక విషయం మాత్రం స్పష్టం. కరోనా వైరస్‌తో ఆరోగ్యానికి జరిగిన నష్టం కన్నా ఆర్థిక వ్యవస్థకు చేకూరిన నష్టమే అపారం. ఇన్నాళ్ల పోరాటం, అనుభవం చెబుతున్నదేమంటే, కొవిడ్-19ను నిర్మూలించటం ఇప్పటికిప్పుడు అసాధ్యమైనా, అతి తక్కువ నష్టంతో దాని ప్రమాదం నుంచి బయటపడటం ఎలా అన్నదే మనం ఆలోచించాలి. మన విధానకర్తలు కూడా ఈ క్రమంలో ఒక నిర్ణయానికి వచ్చినట్లున్నారు. లాక్‌డౌన్‌లను పొడిగించే క్రమంలో కరోనాతో కలిసి జీవించటం నేర్చుకోవాలంటున్నారు. ఈ క్రమంలో లాక్‌డౌన్ కాలంలో ఇస్తున్న అనేక సడలింపుల్లో భాగంగా ఆర్థిక, ఉత్పత్తి కార్యకలాపాలను మే 4 నుంచి ప్రారంభించటం అనేది మొదటి అడుగుగా భావించాలి. కానీ, కొవిడ్-19తో స్తంభించి పోయిన ఆర్థిక కార్యకలాపాలన్నింటినీ పునరుద్ధరించడానికి తగిన వ్యవస్థాగత, ప్రభుత్వపర విధానరూపకల్పన అనేదేమీ లేదు. అలాగే, పాలనాపరమైన ఆదేశాలు, కార్యనిర్వాహణ పద్ధతిలో ఉండే అలసత్వం ఉండనే ఉంటుంది.

మొట్టమొదట వలస కార్మికుల విషయమై సత్వరమే దృష్టి కేంద్రీకరించాలి. వలసకార్మికుల సమస్య రాజకీయ నేతలకు కనిపించనిదైపోయింది. వలసకూలీలు తమ సొంత ఇండ్లకు పోయేందుకు గుంపులు గుంపులుగా నడిచివెళ్తున్న దీన స్థితి ఉన్నది. వారికి కావాల్సిన కనీస అవసరాలు తీర్చటంలో, ఆహారం అందించటంలో ఘోరవైఫల్యం కనిపిస్తున్నది. వారిని ఏ కార్మిక సంస్కరణలు సంతృప్తి పర్చలేదు. లాక్‌డౌన్ కారణంగా వలసకార్మికుల దుస్థితి ప్రపంచానికి తెలిసివచ్చింది. అలాగే కార్మికులు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఏ స్థాయిలో నిరసన వ్యక్తంచేయగలరో కూడా చాటిచెప్పారు. కార్మికులు నగరాల్లో ఉండలేని స్థితిలో వారిని ఎంత వారిస్తున్నా, కాలినడకన గ్రామాలకు తరలిపోతున్నారు. కార్మికులు తిరిగి వచ్చి ఆయా కంపెనీల్లో పనికి చేరుతారా అన్నది జవాబులేని ప్రశ్నగా మారింది. ఈ సందర్భంలో కార్మిక చట్టాలకు నీళ్లొదిలే బదులు కార్మికుల జీవన పరిస్థితులు, సామాజిక భద్రతపై దృష్టిసారించాలి. ఇలా చేసినప్పుడే కార్మికులు తిరిగి పనిలో చేరటానికి ఆశ్వాసాన్ని అందించగలం. ప్రస్తుతం కార్మికుల హక్కుల విషయంలో దేశంలో నెలకొన్న వాస్తవ స్థితిని విస్మరించలేం. కార్మికుల రక్షణ చట్టాలన్నీ నిర్వీర్యం అవుతున్నాయి. ఏదేమైనా.. కార్మికుల హక్కులను హరించటం తగదు. దేశంలో ప్రవేశపెడుతున్న సంస్కరణల విషయంలో చర్చలను పునరుద్ధరించాలి, వాటిని పునర్నిర్మించాలి.

రెండో అతిముఖ్యమైన విషయం.. కొవిడ్-19తో తలెత్తిన సంక్షోభాన్ని ఎదుర్కొ నేందుకు వ్యవస్థాగతమైన నిర్మాణం గురించి చెప్పుకోవాలి. లాక్‌డౌన్‌ను కొనసాగించాలంటే.. ప్రభుత్వం 2005 నాటి డిజాస్టర్ మెనేజ్‌మెంట్ యాక్ట్‌ను అమలుచేయాలి. వ్యవస్థాగతమైన నిర్మాణంలో భాగంగా.. కరోనా నియంత్ర ణకు కేంద్రీకృతమైన నియంత్రణ వ్యవస్థ పకడ్బందీగా పనిచేయాలి. కొన్ని రోజుల వ్యవధిలోనే దాని కార్యాచరణను ప్రారంభించాలి. ప్రజలకు నిత్యావసరాల సరఫ రాలో సమస్యలు తలెత్తకుండా చూడాలి. ప్రస్తుతం ఎరుపు, ఆరెంజ్ జోన్లలో కూడా సరఫరాలకు ఆటంకం కలుగకుండా చూడాలి. సరఫరాలు నిరాటంకంగా కొనసాగేందుకు రాష్ట్ర సరిహద్దుల్లో సమన్వయం ఉండాలి. వివిధ రాష్ట్ర ప్రభు త్వాల మధ్య సమన్వయాన్ని, సహకారాన్ని సాధించేందుకు కృషి చేయాలి.

సమన్వయలోపం అటుంచి, రాష్ట్రాలకు ఆర్థికసాయం విషయంలో కేంద్రం మౌనం వహిస్తున్నది. చాలా రాష్ట్రాల్లో 90 శాతం రెవెన్యూ ఆదాయం పడిపోయిందని, కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ ద్వారా ఆదుకోవాలని పలు రాష్ట్రాలు కోరుతున్నాయి. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర సంబంధాల సమస్య ముందుకువస్తున్నది. రాష్ట్రాల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలనే వాదనలు ముందుకువస్తున్నాయి.

మూడో అంశం-సమాచార వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలి. కరోనా సమాచార మంతా ప్రభుత్వ యంత్రాంగంపై ఆధారపడి ఉన్నది. స్థానిక క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే లాక్‌డౌన్‌ను ఎత్తేయకూడదు.సంస్థలు, కంపెనీల్లో పనిచేస్తున్న కార్మికులకు భవిష్యత్తుపై విశ్వాసాన్ని కల్పించాలి. ఇది అన్నిరకాలుగా, అన్ని ప్రభుత్వ వ్యవస్థలనుంచి కొనసాగాలి. ఆర్థికవ్యవస్థను తిరిగి పట్టాలెక్కించేందుకు అన్నిరకాల చర్యలు సమన్వయంతో సాగాలి.

# రైతు భరోసాతోనే రైతులకు పండగ వాతావరణం

### రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : వలస కార్మికులు వారున్న గ్రామాల్లోనే ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం అయిన సందర్భంగా రెండవ రోజు వ్యవసాయం, మత్యశాఖ, ఉద్యానవనం, పట్టు పరిశ్రమ, జలవనరులు, తదితర శాఖల అభివృద్ధి, భవిష్యత్ లో చేపట్టబోయే కార్యక్రమాలపై సమీక్షించిన అనంతరం విఎంఆర్డిఎ చిల్డ్రన్స్ ఎరీనాలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలనే ముఖ్యమంత్రి ఉద్దేశమని, రానున్న రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వై.యస్.ఆర్. రైతు భరోసా అర్హులైన ప్రతి రైతుకు 5 సంవత్సరాలు ఒక్కొక్క సంవత్సరంనకు రూ.13500/-లు ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. రైతులకు తగిన గుర్తింపు, రైతులకు మనోధైర్యం ప్రభుత్వం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. కరోనా సమయంలో రైతుల ఖాతాలకు రూ.13500/-లు నగదు జమ చేసినట్లు చెప్పారు. 2019లో ఖరీఫ్ సీజన్ లో 14 వేల 736 క్వింటాళ్లు విత్తనాల పంపిణీ చేయడమైనదని, 2020లో ఖరీఫ్ సీజన్ లో 35 వేల క్వింటాళ్లు విత్తనాల పంపిణీ చేసినట్లు తెలిపారు. 2019-20లో వై.యస్.ఆర్. రైతు భరోసా కింద 3 లక్షల 40 వేల 134 మంది రైతులకు పేమెంట్లు చెల్లింపులు చేయడమైనదని, 2020-21లో వై.యస్.ఆర్. రైతు భరోసా కింద 3 లక్షల 48 వేల 207 మంది రైతులకు పేమెంట్లు చెల్లింపులు చేసినట్లు వెల్లడించారు. 2019లో రైతుల వద్ద నుండి 33 ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి 9 వేల 22 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడమైనదని, 3 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుండి 1312 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు చెప్పారు. మత్యకారులకు వేట నిషేధం సమయంలో గతంలో 4 వేల రూపాయలు ఇచ్చేవారని, ప్రస్తుతం దానిని 10 వేల రూపాయలకు పెంచినట్లు తెలిపారు. డీజిల్ ఆయిల్ లీటరు రూ.6.03/-లు నుండి సబ్సిడిని రూ.9.0/-లకు పెంచడమైనదన్నారు. ఈ సబ్సిడీని పొందేందుకు స్మార్ట్ కార్డులు జారీ చేసినట్లు చెప్పారు. ఉద్యాన వన శాఖ ద్వారా 5 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 30న వై.యస్.ఆర్. రైతు భరోసా కేంద్రాలు ప్రారంభించి రైతులకు విత్తనాలు, మందులు విక్రయించడం జరుగుతుందన్నారు. రైవాడ జలాశయం ఆదునీకరణ పనులకు రివర్స్ టెండర్ల ద్వారా 13 లక్షల రూపాయలు ప్రభుత్వానికి ఆదా అయినదన్నారు. జిల్లాలో 2 వేల కోట్ల రూపాయలతో మేజర్, మైనర్ ఇరిగేషన్ పనులు, ఆదునీకరణ పనులు చేపట్టడం జరుతుందని తెలిపారు.

జిల్లాలో ఉన్న 13 రైతు బజార్లను 85 కి పెంచినట్లు చెప్పారు. 65 మొబైల్ రైతు బజార్లు, ప్రైవేట్ కంపెనీలైన జుమాటో, స్విగ్గీలతో ప్రభుత్వం అనుసంధానమై 2 లక్షల 26 వేల 552 రూపాయలు విలువ చేసే 8,298 కేజీల కూరగాయలు ప్రజలకు డోర్ డెలివరీ చేయడమైనదని తెలిపారు. రాష్ట్రంలో వలస కార్మికులు, వ్యవసాయ కార్మికులు, కూలీలకు వారున్న గ్రామాల్లోనే ఉపాధి కల్పిస్తామన్నారు. వ్యవసాయం లాభ సాటిగా, రైతులందరిని సంతోషంగా ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఈ సమావేశంలో అరకు పార్లమెంటు సభ్యులు జి. మాధవి, పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబూరావు, అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్ నాథ్, జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు,

జిల్లాలో ఉన్న పాస్టర్లు, ఇమామ్, మౌజంలు, అర్చకులకు కోటి 80 లక్షలు రూపాయలు ఒక్కొక్కరికి రూ.5 వేల రూపాయలను వారి ఖాతాలకు ప్రభుత్వం జమ చేయడం జరిగిందని, ఇందులో పాస్టర్లు 2114 మంది, ఇమామ్, మౌజంలు 76 మంది, 1426 మంది అర్చకులు ఉన్నట్లు ఆయన వివరించారు.

పాస్టర్లు, ఇమామ్, మౌజంలు, అర్చకులకు చెక్కులు, మత్యకారులకు స్మార్ట్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, పార్లమెంటు సభ్యులు జి మాధవి, శాసన సభ్యులు గొల్ల బాబూరావు, గుడివాడ అమర్ నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్ పాలన చరిత్రలో నిలిచిపోతుంది: బొత్స



విజయవాడ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు బొత్స సత్యనారాయణ, వెల్లంపల్లి శ్రీనివాస్‌రావుతోపాటు ఎమ్మెల్యే మల్లాది విష్ణు, జోగి రమేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. ఏడాది పాటు సంక్షేమ పాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది కాలంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అందించిన సంక్షేమ పాలనను మించి ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నాడన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే దేశంలోని ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా నూటికి తొంబై అయిదు శాతం అన్ని కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. ఎన్నికల మెనిఫెస్టోలో చెప్పిన విధంగా ఈ ఏడాది కాలంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఏ రాష్ట్రంలోని జరగని పరిపాలన అందించారని, దేశంలోని ఇతర రాష్ట్రాలు నేడు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా పరిపాలన అందించారని ప్రశంసించారు. రాష్ట్రంలో అనాదిగా ఉన్న విద్య, వైద్యం, వ్యవసాయం తదితర రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి మెరుగైన పరిపాలన అందిస్తున్నారన్నారు.

# సమయం కవి

## శ్రీకృష్ణ దేవుడు

అదిగదిగో దేవుడు
శ్రీ కృష్ణ దేవుడు
సర్వ మంతా వున్నాడు.
పరమాత్ముని తలచుటయే పుణ్యమైన దినమని
ప్రతి దినము పరమావది మీరని
గోవర్ధన గిరినెత్తి-భయమన్నది పోగొట్టి
వెతలు మోత మోసిరి- ప్రజలు చెంత నిలిచిరి
క్షణమంత పిలుపుతో - సాయమెంతో వుందని
శ్రమజీవన సాధనలో - సర్వజీవ రాసివి;
కొరత లేని జీవనం - ప్రతి ప్రాణికి ప్రాప్తివి.
పాడగా పాటయందు
ఆడగా ఆటయందు
పనిపాటులు యందును
చిత్తం, శరణం అనుకొని
లేనిదంటు తీరెను
ఉన్నదెంతో యిచ్చెను
విశ్వమంత దివ్యము - దివ్యమైన తేజము.

కవిత రచన :
మజ్జి శ్యామసుందరరావు

# పంచాంగం


మాసం : జ్యేష్ఠ ; తిథి : అష్టమి సా.5.05; పుబ్బ రా.2.23; వ.వ.11.14ల 12.44.

శనివారం 30-05-2020

**మేషం** : ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు.ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘ కాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కాం ˆమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవ దర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజ యాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బం దులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిల దొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతత్రా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అను కూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

# పవిత్ర లింగాలు... పంచారామాలు..!


## సంకీర్తన



శివకేశవులకి భేదం లేదు. శివుడే విష్ణువు, విష్ణువే శివుడు. శివుడు ఎక్కడ ఉంటాడో విష్ణువు అక్కడే ఉంటాడు. విష్ణువు ఉన్నచోటే శివుడూ కొలువవుతాడు. శివకేశవుల్లోని ఆ ఏకత్వాన్ని తెలిపే పవిత్ర క్షేత్రాలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెలసిన పంచారామాలు...

'శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే
శివస్య హ ృదయం విష్ణుర్విర్ణోశ్చ హృదయం శివః'... అంటే, శివుని రూపమే విష్ణువు. విష్ణువు రూపమే శివుడు. శివుడి గుండెల్లో కొలువ్కెనది విష్ణువే. విష్ణువు హ ృదయమే శివుడి ఆవాసం... అన్న అర్థాన్ని చాటే ఈ శ్లోకం యజుర్వేదంలోనిది. పంచారామాలుగా మనం పిలిచే ఆ ఐదు క్షేత్రాల్లోనూ కొలువున్నది శివుడే. క్షేత్రపాలకుడు విష్ణువు. పైగా ఆ శివలింగాలన్నీ ఒకే లింగం నుంచి ఉద్భవించినవే. తారకాసురుడు పరమశివభక్తుడు. తపస్సు చేసి శివుడి ప్రాణలింగాన్ని వరంగా పొందిన గర్వంతో దేవలోకంపైకి దండెత్తి, ఇంద్రుణ్ణి ఓడిస్తాడు. దాంతో దేవతలంతా తారకాసురుణ్ణి సంహరించమని ఆ శ్రీమహావిష్ణువుని కోరగా, ఆ శ్రీహరి 'తారకుడు శివభక్తుడు. శివుడి ప్రాణలింగాన్ని పొందినవాడు. నేను వధించలేను. శివుణ్నే ఆశ్రయించండి' అని చెప్పాడు. అప్పుడు దేవతలు శివుణ్ణి శరణు కోరగా 'నా ప్రియభక్తుడ్కెన తారకుణ్ణి నేను చంపలేను. మిమ్మల్నీ కాదనలేను. కుమారస్వామి వధిస్తాడు' అని చెబుతాడు. అంతట ఆ షణ్ముకుడు దేవసేనకు సారథ్యం వహించి తారకుడితో యుద్ధం చేశాడు. శక్తి ఆయుధంతో ఎన్నిసార్లు ఆ అసురుడి శరీరాన్ని ముక్కలుగా చేసినా మళ్లీ అతుక్కుపోతున్నాయి. ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్న కుమారస్వామికి శివుడు ప్రత్యక్షమై, 'కుమారా ఆందోళన చెందకు. తారకుడి కంఠంలో నా ప్రాణలింగం ఉన్నంతవరకూ అతను చనిపోడు. దాన్ని ముక్కలుచేయాలి' అని చెబుతాడు. అప్పుడు కుమారస్వామి ఆగ్నేయాస్త్రంతో ఆ లింగాన్ని ఐదు ముక్కలు చేయగా అవి క ృష్ణా, గోదావరీ తీరాల్లో పడ్డాయి. ఓంకార నాదంతో అవి మళ్లీ ఏకమవబోతుండగా విష్ణుమూర్తి ఆదేశం మేరకు పడ్డ చోటే ఆ లింగ శకలాలను దేవతలు వెంటనే ప్రతిష్ఠించి ఆలయాలు నిర్మించారకన్నది పౌరాణిక కథనం. అవే ద్రాక్షారామం, అమరారామం, క్షీరారామం, సోమారామం, కుమారారామాలు.

క్షీరారామం! క్షీర రామలింగేశ్వర స్వామిగా పూజలందుకుంటోన్న ఈ క్షేత్రం పశ్చిమగోదావరిజిల్లాలోని పాలకొల్లులో ఉంది. పంచారామాల్లోని మిగిలిన నాలుగు క్షేత్రాల్లో లింగశకలాలను దేవతలు ఒకేసారి ప్రతిష్ఠించగా, క్షీరారామంలో మాత్రం త్రేతాయుగంలో రాముడు ప్రతిష్ఠించాడట. ఇక్కడి శివలింగం రెండున్నర అడుగుల ఎత్తులో తెల్లగా ఉంటుంది. అందుకే దీనికా పేరు. ఉత్తరాయణ, దక్షిణాయన ప్రారంభంలో ఉదయంవేళలో సూర్యకిరణాలు గోపురం రెండో అంతస్తు నుంచి లింగంమీద పడతాయి. గర్భగుడిలోని మూలవిరాట్టును నలువ్కెపులా ఉన్న కిటికీలనుంచి చూడవచ్చు. తొమ్మిదో శతాబ్దంనాటి చాళుక్యులే ఈ ఆలయాన్నీ కట్టించినట్లు చెబుతారు. 120 అడుగుల ఎత్తులో తొమ్మిది అంతస్తుల్లో నిర్మించిన గోపురం ఈ ఆలయ ప్రత్యేకత. ఆలయ క్షేత్రపాలకుడు జనార్ధనుడు. ఇక్కడ ఒక్కరోజు ఉంటే ఏడాదిపాటు కాశీలో ఉన్న పుణ్యం దక్కుతుందట. సూర్యభగవానుడు, సప్తమాతృక, పార్వతీదేవి, బ్రహ్మ, సరస్వతి, కనకదుర్గ, కాలభ్కెరవ, నటరాజు, దత్తాత్రేయ... ఇలా పలు దేవతలూ కొలువయ్యారిక్కడ. ఏలూరుకి సుమారు 110 కి.మీ.దూరంలో ఉందీ ఆలయం. ...సశేషం



# వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు – సీఎం

## మన పాలన - మీ సూచన పై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ 'ప్రజారోగ్యం' పై ఐదవ రోజు కార్యక్రమం



శ్రీకాకుళం : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం,రాష్ట్ర రహదారులు,భవనాల శాఖా మంత్రి ధర్మాన క్రిష్ణ దాస్,శాసన సభ్యులు కంబాల జోగులు, డా.సీదరి అప్పలరాజు, జిల్లా కలెక్టర్ జె నివాస్, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చుటకు అడుగులు ముందుకు వేసాం. వైద్యం, విద్య పేదవారికి అందాలని వైయస్ఆర్ కలలు కన్నారు. మేనిఫెస్టోలో సంవత్సర ఆదాయం రూ.5 లక్షలు ఉన్నవారికి కూడా అమలు చేస్తామన్నాం. చేస్తున్నాం. 1.42 కోట్ల కుటుంబాలు ఆరోగ్య శ్రీ పరిధిలో ఉన్నారు. ఆరోగ్య శ్రీ పరిధి లో 2 వేల జబ్బులు దాకా తీసుకువస్తాం. పశ్చిమగోదావరి జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు ఇతర రాష్ట్రాలలోని 132 ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ క్రింద వైద్యం చేసుకునే సౌకర్యం కల్పించడం జరిగింది. వైయస్ఆర్ ఆరోగ్య ఆసరా క్రింద నెలకు రూ.5000 చొప్పున సహాయం, 9 రకాల దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి రూ.5 నుండి రూ.10 వేలు పింఛన్లు అందిస్తున్నాం.క్యూఆర్ కోడ్ ను ఆరోగ్య శ్రీ కార్డులో పెట్టాం. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే వ్యక్తి వివరాలు తెలుస్తుంది. 1.33 కోట్ల మందికి కార్డులు పంపిణీ చేసాం.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలు కలిగిన మందులు అందిస్తున్నాం. 3 ప్రాంతీయ డ్రగ్ స్టోర్ లను నిర్మిస్తున్నాం. కంటి వెలుగు కార్యక్రమంను రూ.566 కోట్లతో చేపట్టాం పాఠశాలల విద్యార్థులు 70 లక్షల మందికి పరీక్షలు. 4.36 లక్షలు మందికి దృష్టి లోపం, 1.29 లక్షల మందికి కళ్ళజోళ్ళు పంపిణీ ,46 వేల మంది కి శస్త్ర చికిత్సలు చేయించాలి. సదరం ధ్రువీకరణ పత్రాలు గతంలో 57 కేంద్రాల్లో జారీ చేయగా, ఇప్పుడు 167 కేంద్రాల్లో జారీ. నాడు నేడు కార్యక్రమంలో ఆసుపత్రుల రూపురేఖలు మార్పు, 16 టీచింగ్ ఆసుపత్రులను మంజూరు. దీంతో రాష్ట్రంలో మొత్తం 27 టీచింగ్ ఆసుపత్రులు ఐటిడీఏ పరిధిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు రూ. 16000 కోట్లు ఖర్చు చేస్తాం. 13000 పైగా వైయస్ఆర్ గ్రామ, వార్డు క్లినిక్ లు ఏర్పాటు, రూ.2600 కోట్లు మంజూరు , 1060 కొత్త 104, 108 వాహనాలు జూలై 1వ తేదీన ప్రారంభం. కరోనా సమయంలో 14410 ఫోన్ నంబరుతో వైయస్ఆర్ టెలీ మెడిసిన్ సదుపాయం మందులు అందజేయుటకు ప్రతి పిహెచ్ సికి ఒక మోటార్ బైక్ 9712 వైద్యులు, సిబ్బంది భర్తీకి చర్యలు. వారంలో నోటిఫికేషన్ కరోనా సమయంలో యుద్ధప్రాతిపదికన పనిచేసాం. అందరూ బాగా పనిచేశారు జిల్లాకు ఒక విఆర్డిఎల్ లాబ్ లు ఏర్పాటు337 ట్రూ నాట్ మెషీన్లు సిహెచ్ సి లలో ఏర్పాటు 3.42 లక్షల పరీక్షలు చేసాం. రాష్ట్రంలో 0.95 శాతం మాత్రమే పాజిటివ్ కేసులు , 65.49 శాతం రికవరీ, 1.25 శాతం మాత్రమే మరణాల రేటు దేశంలో కరోనాపై పటిష్ట చర్యలు చేపట్టిన రాష్ట్రం మనది. కరోనాతో సహజీవనం చేయాలి. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలి. రాష్ట్రంలో 38000 ఐసోలేషన్ బెడ్లు సిద్ధంగా ఉన్నాయి . విజయవాడలో ముఖ్యమంత్రి సభలో పాల్గొన్న ఎచ్చెర్ల మండలం పూడివలస గ్రామానికి చెందిన కోరపాక నరేష్ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధితో అనారోగ్యం భారీన పడినప్పుడు ఆరోగ్య శ్రీ ఆదుకుంది. నెల పింఛను రూ.10 వేలు 1వ తేదీ ఉదయం 6 గంటల నాటికి అందుతుంది. ఈ కార్యక్రమంలో సిపిఓ ఎమ్.మోహన రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం.చెంచయ్య, డిసిహెచ్ఎస్ బి.సూర్యారావు, ఆరోగ్య శ్రీ జిల్లా సమన్వయ అధికారి సాయిరాం, నగర పాలక సంస్థ ఆరోగ్య అధికారి జి.వెంకట రావు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డా.బి.జగన్నాథ రావు, రామ్మోహన్ రావు, కృష్ణ మోహన్, లీలా, నరేష్ కుమార్., జిల్లా మలేరియా అధికారి వీర్రాజు, ఐసిడిఎస్ జి.జయదేవి., దువ్వాడ శ్రీనివాస్, తదితర అధికార, అనధికారులు పాల్గొన్నారు.

# పగడ్బందీగా విధులు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్



విశాఖపట్నం : ఇతర దేశాలనుండి రాష్ట్రాలనుండి జూన్, జూలై మాసాలలో అధిక సంఖ్యలో ప్రయాణికులు, వలస కార్మికులు జిల్లాకు రానున్న నేపథ్యంలో జిల్లా అధికారులు, కమిటీల బృందం కేంద్ర ప్రభుత్వ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పగడ్బందీగా విధులను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక వుడా చిల్డ్రన్ ఎరీనా లో కోవిడ్ నియంత్రణ కమిటీలతో సమావేశాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ ఒకటవ తేదీ నుండి ఇతర దేశాల నుండి మరియు రాష్ట్రాల నుండి డొమెస్టిక్ , ఇంటర్నేషనల్ ఫ్లైట్స్ ఎక్కువ సంఖ్యలో వస్తున్నాయన్నారు. హైరిస్క్ రాష్ట్రాలైన గుజరాత్ , మహారాష్ట్ర , మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ, చెన్నై ల నుండి ఫ్లైట్స్ మరియు రైళ్ల ద్వారా ప్రయాణికులు, వలస కార్మికులు వస్తున్నారన్నారు.

అదేవిధంగా సీ పోర్టుల ద్వారా షిప్పు లలో సైతం వస్తున్నారని, బస్సులు కూడా ఆయా రాష్ట్రాల నుంచి నడవనున్నాయన్నారు. ఈ విధంగా వచ్చిన ప్రయాణికులను ప్రోటోకాల్ ప్రకారం ఏ ఒక్కరినీ వదలకుండా స్క్రీనింగ్ పరీక్షలు ,పల్స్ ఆక్సీ మీటర్, ఫిజికల్ టెస్టును నిర్వహించాలన్నారు. అంతర్జాతీయ ప్రయాణీ కులను తప్పనిసరిగా క్వారంటైన్ కేంద్రాలలో ఉంచి పరీక్షలను నిర్వహిం చాలన్నారు.

ఎయిర్, రైల్, షిప్, బస్ లలో వస్తున్న ప్రతీ వ్యక్తిని తప్పని సరిగా కోవిడ్ పరీక్షలను నిర్వహించాలన్నారు. ప్రతీ ఒక్క ప్రయాణీకుని సంబంధించిన వివరాల మొబైల్ యాప్ డేటాను సేకరించాలన్నారు. ప్రయాణి కులకు టెస్టుల నిమిత్తం తాత్కాలికంగా ఏర్పాటు చేసే కేంద్రాలలో మొబైల్ టాయిలెట్లను , త్రాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. వృద్ధులు, గర్భిణీలు,10 సం.లలోపు పిల్లలు, దీర్ఘకాలికవ్యాధులు ఉన్న వారిని హోమ్ క్వారంటయిన్ కు పంపివేయాలన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్లు వేణుగోపాల్ రెడ్డి, అరుణ్ బాబు, కమిటీ మెంబర్లు ,ఇతర జిల్లా అధికారులు హాజరయ్యారు.

# వేలాది మంది ఎల్‌జి పాలిమర్స్ గ్యాస్ బాధితుల నిరసన

## యాజమాన్యం దక్షిణ కొరియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని సిపిఐ(ఎం)ఖండన



విశాఖపట్నం : ఇండ్ల దగ్గరే డిమాండ్స్ పోస్టర్స్‌తో వినూత్న నిరసనలో పాల్గొన్న ఎల్‌జి పాలిమర్స్ గ్యాస్ బాధితులందరికీ సిపిఎం పార్టీ అభినందనలు. కంపెనీని తరలించాలని, యాజమాన్యన్ని రెస్టు చేయాలనివేల సంఖ్యలో ప్రజలు నిరసన తెలియజేయటం చూస్తే బాధిత ప్రజలు ఎంత ఆగ్రహావేశాలతో ఉన్నారో ప్రభుత్వం ఇప్పటికైన అర్థం చేసుకోవాలని సిపిఎం ప్రభుత్వాన్ని కోరుతున్నది. ఎల్‌జి పాలిమర్స్ గ్యాస్ లీక్ బాధితులు తమ ఇళ్ళ ముందు డిమాండ్స్ పోస్టర్స్ పెట్టుకొని నిరసన తెలియజేశారు. కంపెనీని తరలించాలని, యాజమాన్యాన్ని అరెస్ట్ చేయాలని, జీవితకాలం పాటు హెల్త్ కార్డు ఇవ్వాలని, సూపర్ స్పెషాలిటీ హస్పిటల్ నిర్మించాలని, 3 కిలోమీటర్ల పరిధిలో ఉన్నవారందరికి నష్టపరిహారం చెల్లించాలని, ఎల్‌జి పాలిమర్స్ కంపెనీ భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వ పెట్టుబడితో స్థానికులకు ఉపాధి కల్పించాలని, అక్రమంగా బాధితులపైన, సిపిఎం నాయకులపై పోలీసులు పెట్టిన కేసులు రద్దు చేయాలని డిమాండ్స్‌తో ఈ వినూత్న నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన వేలాది మంది బాధితులను సిపిఎం విశాఖ నగర కమిటీ అభినందిస్తున్నది. ఈ సంధర్భంగా సిపిఐ(ఎం) నాయకులు పెతకంశెట్టి వెంకటరెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారు. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నం.తక్షణం బేషరుతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి డా॥ బి.గంగారావు మాట్లాడుతూ గ్యాస్ దుర్ఘటన జరిగి 3 వారాలు దాటినా రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యాన్ని అరెస్‌ట చేయకప్పోవడం సిగ్గుచేటని అన్నారు. అలాగే ప్రమాదకర్మైన ఈ పరిశ్రమను తరలిస్తామని కూడా ప్రభుత్వం నేటికి స్పష్టంగా ప్రకటన చేయలేదని అన్నారు. కమిటీ రిపోర్టులపేర కాలయాపన చేస్తుందన్నారు. అలాగే గ్యాస్ లీక్ తీవ్రత 3 కి॥మీల పరిధిలో ఉంది. ఈ పరిధిలో ఉన్న వారందరికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఏడాది పాటు కాకుండా లైఫ్‌లాంగ్‌హెల్త్ కార్డులు ఇవ్వడంతోపాటు వెంకటాపురంలో మినీ సూపర్‌స్పెషాలిటీ హస్పిటల్ నిర్మించాలని కోరారు.ఎల్‌జి పాలిమర్స్ యాజమాన్యం దక్షిణ కొరియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నది. బాధిత ప్రజలందరికీ అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, భోజనాలు కూడా పెడుతున్నామని, కంపెనీ అక్కడే వుండాలని ప్రజలు కోరుకుంటున్నారనే అబద్దపు ప్రచారాలకు యాజమాన్యం ప్రచారం చేయటం పచ్చిదుర్మార్గం. సిపిఎం పార్టీ యాజమాన్య తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తుందని పిలుపునిచ్చారు. వైసిపిలో కొందరూ కంపెనీ డైరెక్టర్లకు తరుచూకలవటం, మెమారాండాల పేర కంపెనీకి అనుకూలంగా వ్యవహరిస్తూ బాధిత ప్రజల్లో ,చీలికలు తీసుకురావటానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వీటిని యాజమాన్యం దక్షిణ కొరియాలో తమకి అనుకూలంగా ప్రచారం చేసుకుంటుందని గంగారావు అన్నారు.

# సీఎంగా జగన్మోహన్‌రెడ్డి పరిపాలన దేశంలో ఆదర్శం



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వైయస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి నేటికి ఏడాది పూర్తయిన సందర్భంగా 21 వార్డ్ పరిధిలో గల తెలకుల సంఘం 54 మంది కుటుంబాలకు 2 మాస్క్ లు, ఒక కేజీ కందిపప్పు ను చినవాల్తేర్ లో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ అందజేశారు. వంశీకృష్ణ మాట్లాడుతూ సీఎం గా జగన్మోహన్ రెడ్డి పరిపాలన ను దేశంలో ఆదర్శం అని అన్నారు. తన మన అని బేధాలు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను చేరువయ్యాయని తెలిపారు. పాదయాత్రలో ప్రజల కష్టాలు ప్రత్యక్షంగా తెలుసుకొన్న నేపద్యంలో ప్రజల సమస్యలు వెంటనే తెలుసుకొని బ్రహ్మాండమైన ప్రగతి పాలన సాగుతోందని అన్నారు. కార్యక్రమంలో తెలకుల సంఘం నాయకులు అప్పారావు, భాస్కరరావు, వాణి పాటు పార్టీ నాయకులు రవికుమార్, నరేష్, సంగీతారావు, కాశి, విజయ్ పాల్గొన్నారు.

**LOSS OF PASSPORT**

I, SEKHARAMANTRI SUJATHA W/O SEKHARAMANTRI VENKATESWARA RAO, Residing at 10-9, YELLAPUVANIPALEM, GOPALAPATNAM, VISAKHAPATNAM, AP 530027 hereby declare that I lost my original Passport No. S0952162,Issued on 26" MARCH, 2018 by Passport Office, Visakhapatnam, Valid upto: 25''' MARCH, 2028 while was traveling by motor cycle from my house Yellapuvanipalem to Gopalapatnam, Visakhapatnam for taking Photostat copies, I tried my level to trace, but in vain. If any one found, please contact 8500368776.

## 'చరిత్ర గతిని మారుస్తున్న నాయకుడు సీఎం జగన్

తాడేపల్లి: సీఎం వైఎస్ జగన్ పాలనకు నేటితో ఏడాది పూర్తయిన సందర్భంగా వైఎస్సార్‌సీపీ కేంద్ర పార్టీకార్యాలయం వద్ద ఘనంగా వేడుకలను నిర్వహించారు. సీఎంగా వైఎస్ జగన్ ప్రమాణ స్వీకారం చేసి ఏడాది కావడంతో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించి, దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఆంధ్రప్రదేశ్ చరిత్ర గతిని మార్చి నేటికి ఏడాదయ్యింది. రాష్ట్ర స్వరూపాన్ని సీఎం జగన్ మార్చేశారు. భావితరాలు మెచ్చే విధంగా ఏడాది పాలన సాగింది. మేనిఫెస్టోలో పెట్టిన 90శాతం హామీలను అమలు చేశారు. ప్రజలు జగన్‌మోహన్ రెడ్డి మీద నమ్మకాన్ని నిలబెట్టారు.

# రేషన్ సరుకుల పంపిణీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లులోనూ అక్రమాలు

## జిల్లాలో 146కుపైగా సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులకు డిపోలు అప్పగింత

విశాఖపట్నం : అక్రమాలకు పాల్పడిన నేరంపై కేసులు నమోదైన రేషన్ డిపోల పరిధిలోని కార్డుదారులకు నిత్యావసర సరుకుల పంపిణీకి ఆటంకం లేకుండా ప్రభుత్వం చేస్తున్న ప్రత్యామ్నాయ ఏర్పాట్లులో కూడా అవకతవకలు జరుగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలో అవకతవకలకు పాల్పడిన 146 మందికిపైగా రేషన్ డీలర్ల కుటుంబ సభ్యులకు సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, డ్వాక్రా సంఘాలకు 'రాజకీయ, ఆర్థిక ఒత్తిళ్లు'కు లోబడి రేషన్ పంపిణీ బాధ్యతలను అప్పగించేశారు. దీంతో డీలర్ల దోపిడీ నిరాటకంగా సాగుతుంది. ఆంధ్రప్రదేశ్ లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ-2018 నిబంధనలు 8 (5) ప్రకారం ఏదైనా రేషన్ డిపో డీలరు అవకతవకలకు పాల్పడిన నేరంపై కేసు నమోదైనా, క్రమశిక్షణా చర్యలకు గురైనా నిత్యావసర సరుకులు పంపిణీకి ఆటంకం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. అందులో భాగంగా ఈ-పోస్ పోర్టబులిటీ విధానం ఉన్న ఏ రేషన్ డిపోలోనైనా ... ఎక్కడ నుంచైనా కార్డుదారులు సరుకులు తీసుకోవచ్చు. ఈ మేరకు విస్తృతం ప్రచారం చేయాలి. కాగా సుదూర, మారుమూల, అందుబాటులో లేని ప్రాంతాలకు సంబంధించి అసాధారణ సందర్భాల్లో దగ్గరలో రేషన్ డిపో ఏదీ లేనపుడు జాతీయ ఆహార భద్రత చట్టం-2013, లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వు-2015లో పేర్కొన్న ప్రభుత్వ సంస్థలు, ఇన్‌స్టిట్యూషన్లు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, డ్వాక్రా సంఘాలకు మూడు నెలల వరకు సరుకుల పంపిణీ బాధ్యతలను అప్పగించాలి. తదుపరి డీలరును నియమించేంత వరకు ... ఏది ముందైతే అప్పటి వరకు సరుకులు పంపిణీ చేయడానికి తాత్కాలిక ఏర్పాట్లు చేయాలి. సరుకుల పంపిణీ సమయంలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, డ్వాక్రా సంఘాల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారిలకు మాత్రమే తాత్కాలికంగా డిపోల్లోకి ప్రవేశం. ఈ మేరకు రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ ఉత్తర్వు (సిసిఎస్ ఆర్‌ఇఎఫ్ నెం. పిడిఎస్. 11 (1)/1021/11/2019 తేది : 16-8-2019) కూడా జారీ చేసింది.

అయితే ప్రజా పంపిణీ వ్యవస్థ 6-ఏ కేసులు, క్రమశిక్షణా చర్యలకు గురైన రేషన్ డిపోల సమీపంలో చాలా రేషన్ డిపోలున్నప్పటికీ పోర్టబులిటీ విధానంలో ఎక్కడి నుంచైనా సరుకులు తీసుకోవచ్చని ప్రచారం చేయకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కేసి తహాశీల్దార్‌లు, దిగువ స్థాయి పౌరసరఫరాల శాఖ అధికారులు అక్రమాలకు పాల్పడిన డీలర్ల కుటుంబ సభ్యులకు చెందిన సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, డ్వాక్రా సంఘాలకు సరుకుల పంపిణీ బాధ్యతలు అప్పగిస్తూ సిఫార్సులు చేస్తున్నారు.



అందుకు తాజా ఉదాహరణ ... అనకాపల్లిలోని 14, 84 రేషన్ డిపోలే ! మరో 8 డిపోలకు కూడా అదే పంథాను అనుసరించడానికి సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలో 2,193 రేషన్ డిపోలుండగా గ్రామీణ జిల్లాలో 1,706 సిటీలో 487 డిపోలున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గ్రామీణ జిల్లాలో 104కు పైగా సిటీలో 42కు పైగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, డ్వాక్రా సంఘాలకు సరుకుల పంపిణీ బాధ్యతలు అప్పగించినట్టు తెలిసింది. నిబంధనలకు విరుద్ధంగా సరుకుల పంపిణీ బాధ్యతలను సెల్ఫ్ హెల్ప్, డ్వాక్రా సంఘాలకు అప్పగించినప్పటికీ మూడు నెలలకు మించకూడదు. కాని సంవత్సరాల తరబడి కొన్ని డిపోలను సెల్ఫ్ హెల్ప్ గ్రూపులే నిర్వహిస్తుండడంపట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

సమగ్ర దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలి : కాంగ్రేగుల వెంకటరమణ

తక్షణం నిబంధనలకు విరుద్ధంగా రేషన్ డిపోలను తాత్కాలిక ప్రాతిపదికన నిర్వహిస్తున్న సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల నియమామకంపై సమగ్ర దర్యాప్తు చేయాలని జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కాంగ్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు.

ప్రభుత్వ నిబంధనలను కాదని సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు సిఫార్సు చేసిన సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రేగుల వెంకటరమణకోరారు.

ఈ మేరకు శనివారం జిల్లా కలక్టర్, జాయింట్ కలక్టర్‌కు వినతిపత్రం పంపామన్నారు.

# వైసీపీ ప్రభుత్వానికి ఏడాది



నవ శకానికి నాంది పలికిన శుభ ఘడియ.. రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించిన రోజు... విలువలు, విశ్వసనీయతకు ప్రజలు పట్టం కట్టిన రోజు... మూకుమ్మడి కుట్రలను ప్రజలు నిర్ద్వందంగా తిప్పికొట్టిన రోజు... ప్రజా కంటక పాలనకు ముగింపు పలికిన రోజు... తిరుగులేని ప్రజాబలంతో వైఎస్సార్ సీపీ అఖండ విజయం సాధించిన రోజు... 151 అసెంబ్లీ సీట్లు, 22 ఎంపీ సీట్లు గెలుచుకుని 50 శాతం ఓట్లతో విజయ దుందుభి మోగించిన రోజు.. 86 శాతం అసెంబ్లీ సీట్లు, 92 శాతం ఎంపీ సీట్లతో రాజకీయ రికార్డులు సృష్టించిన రోజు... 'కావాలి జగన్...రావాలి జగన్' జన నినాదం నిజమైన రోజు...







అమరావతి : రాజకీయాల్లో సరికొత్త చరిత్ర లిఖిస్తూ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అఖండ విజయం సాధించి నేటికి సరిగ్గా ఏడాది అవుతోంది. 2019 మే 11వతేదీన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరగగా మే 23న ఫలితాలు వెలువడ్డాయి. ఈవీఎంలు తెరిచి ఓట్ల లెక్కింపు మొదలైన కొన్ని క్షణాల్లోనే వైఎస్సార్ సీపీ విజయ దుందుభి ఖాయమన్నది స్పష్టమైపోయింది. రౌండ్ల లెక్కింపు కొనసాగుతున్న కొద్దీ మెజార్టీ ఎంత అనే ప్రశ్న మినహా విజయంపై ఎవరికీ సందేహాలు లేవు. అప్రతిహతంగా సాగిన విజయప్రస్థానం ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యేసరికి వైఎస్సార్‌సీపీ ఏకంగా 151 అసెంబ్లీ నియోజక వర్గాలు, 22 పార్లమెంట్ నియోజకవర్గాల్లో నెగ్గి అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన 2019 ఎన్నికల్లో 86 శాతం అసెంబ్లీ సీట్లు, 92 శాతం ఎంపీ సీట్లను సాధించి తిరుగులేని ప్రజాబలంతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజేతగా నిలిచారు. నేటికి ఏడాది అవుతున్నా ఆనాటి విజయం ఇప్పటికీ ప్రజల కళ్లముందు కదలాడుతూ మధురానుభూతి కలిగిస్తోంది.

### రాష్ట్ర చరిత్రలో ఓ పార్టీ అతిపెద్ద విజయం

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో వైఎస్సార్ సీపీ ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే అతిపెద్ద విజయాన్ని సాధించి రికార్డులు తిరగరాసింది. మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకంగా 151 స్థానాల్లో విజయదుందుభి మోగించింది. 25 లోక్‌సభ నియోజకవర్గాల్లో 22 చోట్ల విజయ కేతనం ఎగురవేసింది. 2019 ఎన్నికల్లో మొత్తం 50 శాతం ఓట్లు, 86 శాతం అసెంబ్లీ సీట్లు, 92 శాతం ఎంపీ సీట్లతో వైఎస్సార్‌సీపీ సరికొత్త చరిత్ర సృష్టించింది. రాష్ట్ర చరిత్రలో ఈ స్థాయిలో ఓట్లు, సీట్లు మరే పార్టీ సాధించలేదు. అంతకుముందు ప్రత్యేక పరిస్థితుల్లో జరిగిన 1972 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస సీపీఐ కూటమి, 1994 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ వామపక్షాల కూటమి భారీ విజయాలు సాధించాయి.

1971లో బంగ్లాదేశ్‌తో యుద్ధంలో విజయం సాధించిన అనంతరం ఇందిరాగాంధీ ప్రభంజనంలో జరిగిన ఎన్నికలు కాంగ్రెస్ సీపీఐ కూటమికి ఘన విజయం చేకూర్చాయి. అయితే కాంగ్రెస్‌కు ఆ ఎన్నికల్లో ప్రతిపక్షమే లేదు.

ఆ కారణంగా ఇండిపెండెంట్లు రెండో స్థానంలో నిలవడంతో అవి ఏకపక్ష ఎన్నికలని అర్థమవుతోంది. ఇక 1994 ఎన్నికల్లో టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు ఉభయ కమ్యూనిస్టు పార్టీలతో పొత్తు పెట్టుకుని పోటీ చేశారు. అప్పటికి వామపక్షాలకు రాష్ట్రంలో ఎంతో కొంత బలం ఉంది. ఆ ఎన్నికల్లో టీడీపీకి 44 శాతం, సీపీఐకి 3.39 శాతం, సీపీఎంకు 2.96 శాతం ఓట్లు వచ్చాయి. అయితే ఏ పార్టీతోనూ పొత్తు లేకుండా ఒంటరిగా బరిలోకి దిగిన వైఎస్సార్ సీపీ 2019 ఎన్నికల్లో అధికార టీడీపీ కుట్రలు, ఎల్లో మీడియా విష ప్రచారాన్ని ఎదుర్కొని ఏకంగా 50 శాతం ఓట్లతో ఘన విజయం సాధించి రాష్ట్ర చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించింది. ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి, కృష్ణా%--%గుంటూరు, ప్రకాశం%--%నెల్లూరు, రాయలసీమ... అన్ని ప్రాంతాల్లోనూ ప్రజలు వైఎస్ జగన్‌కు అఖండ మెజార్టీ చేకూర్చారు.

### కుట్రలు పటాపంచలు

ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి 1995లో సీఎం అయినప్పటి నుంచి ఒక్కసారి కూడా ఒంటరిగా పోటీ చేయని చంద్రబాబు 2019లో ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చేందుకు తెరచాటు ఎత్తులు వేశారు. అందులో భాగంగానే జనసేన విడిగా పోటీ చేసింది. ఆ పార్టీ ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, బీఎస్పీతో పొత్తు పెట్టుకునేలా చంద్రబాబు తెరచాటు మంత్రాంగం నడిపారు. జనసేన పొత్తులో భాగంగా ఏ సీట్లు సీపీఎం, సీపీఐ, బీఎస్పీలకు కేటాయించాలో కూడా టీడీపీ ప్రధాన కార్యాలయంలోనే నిర్ణయించారు. లోకేశ్ పోటీ చేసిన మంగళగిరిలో జనసేన బరిలో దిగకపోవడమే ఇందుకు మచ్చు తునక. పవన్ కల్యాణ్ పోటీ చేసిన భీమవరం, గాజువాక నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థుల తరపున చంద్రబాబు ప్రచారం కూడా చేయలేదు. చంద్రబాబు, లోకేశ్ పోటీ చేసిన కుప్పం,

మంగళగిరిలలో తమ మిత్రపక్షాల తరపున పవన్ కల్యాణ్ ప్రచారం చేయలేదు. ఇక చంద్రబాబు జాతీయ స్థాయిలో రాహుల్‌గాంధీతో బహిరంగంగానే అవగాహన కుదుర్చుకుని ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చేలా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పోటీ చేసేలా చూశారు. చంద్రబాబు అనుకూల మీడియా అయితే వైఎస్ జగన్, వైఎస్సార్‌సీపీపై అసత్యాలు, అభూత కల్పనలతో పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేసింది. అంతా మూకుమ్మడిగా పన్నిన కుట్రలను వైఎస్ జగన్ ఒక్కరే ఒంటిచేత్తో ఎదుర్కొన్న తీరు జాతీయ స్థాయిలో అందరినీ ఆకర్షించింది.

### చావు దెబ్బతిన్న టీడీపీ

2019 ఎన్నికల్లో టీడీపీ చావు దెబ్బతింది. 36 ఏళ్ల ఆ పార్టీ చరిత్రలో చంద్రబాబు సారథ్యంలో ఘోర ఓటమిని చవి చూసింది. 175 నియోజకవర్గాల్లో పోటీ చేసి కేవలం 23 సీట్లలోనే నెగ్గింది. లోకేశ్‌తో సహా చంద్రబాబు మంత్రివర్గంలోని 19 మంది మంత్రులు, స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లు ఘోర పరాజయం చెందారు. నాలుగు జిల్లాల్లో టీడీపీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. ఇక తొలిసారి పోటీ చేసిన జనసేన కేవలం ఒక్క స్థానంలో విజయం సాధించింది. ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ పోటీ చేసిన రెండు నియోజకవర్గాల్లోనూ పరాజయం పాలయ్యారు. జాతీయ పార్టీలు పత్తా లేకుండాపోయాయి. వైఎస్సార్‌సీపీకి అఖండ విజయాన్ని అందించిన 2019 ఎన్నికలు 70 ఏళ్ల రాష్ట్ర ఎన్నికల చరిత్రలో సరికొత్త చరిత్రను సృష్టించాయనడంలో సందేహం లేదు.

### విశ్వసనీయత... విలువలకు పట్టం

వైఎస్ జగన్ నేతృత్వంలోని వైఎస్సార్ సీపీకి ప్రజలు అఖండ విజయం చేకూర్చటానికి ప్రధాన కారణం విలువలు, విశ్వసనీయతే. 2011లో పార్టీని స్థాపించినప్పటి నుంచి ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా వైఎస్ జగన్ తన విశ్వసనీయతను కోల్పోలేదు. విలువలపై రాజీ పడలేదు. 2014 ఎన్నికల్లో తృటిలో అధికారం చేజారినా సరే విలువలతో కూడిన రాజకీయాలకే కట్టుబడ్డారు. వైఎస్సార్ సీపీ నుంచి గెలిచిన 23 మంది ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి టీడీపీలో చేర్చుకున్నా, వారిలో నలుగురిని మంత్రులను చేసినా దృఢంగా చంద్రబాబు ప్రజా కంటక పాలనపై అలుపెరగని పోరాటం చేశారు.

పాదయాత్రతో భరోసా ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైఎస్ జగన్ రాష్ట్రంలో 341 రోజుల పాటు 3,648 కి.మీ. మేర నిర్వహించిన 'ప్రజాసంకల్ప యాత్ర' ద్వారా కష్టాల్లో ఉన్నవారికి 'నేను విన్నాను... నేను ఉన్నాను' అని భరోసా కల్పించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా నవరత్నాల పథకాలతో 2019 ఉగాది రోజు విడుదల చేసిన మేనిఫెస్టో ద్వారా తాను అందించనున్న సువర్ణ పాలనను వివరించారు. అందుకే యావత్ రాష్ట్ర ప్రజానీకం 'రావాలి జగన్... కావాలి జగన్' అని ముక్తకంఠంతో నినదిస్తూ అద్భుత విజయాన్ని అందించింది.

---

# గాజువాక చిన కోరాడ గ్రామంలో బోరువెల్‌కు శంఖుస్థాపన




గాజువాక : పెదగంట్యాడ ప్రజల పేదల సంక్షేమానికి రాష్ట ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారు అని గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి అన్నారు శుక్రవారం పెదగంట్యాడ మండలం పరిధి చిన కోరాడ గ్రామం దుర్గాదేవి దేవాలయ ప్రాగణంలో 76 వ వార్డు వై యస్ ఆర్ సిపి అభ్యర్థి దొడ్డి రమణ అధ్యక్షతను కార్యక్రమం జరిగింది వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి 151 అసెంబ్లీ సీట్లు సాధించి ప్రజలకు సుపరిపాలను అందిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని వార్షికోత్సవాలలో బాగంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వేసవి కాలంలో ప్రజలకు ధహోరితిని తెర్చడానికి భోరువేలకు శంకుస్థాపన చేసారుఎమ్మెల్యే గారు మాట్లాడారు అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు, ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు నవరత్నాలను ఏడాది కాలంలో పూర్తిచేసారు అని అన్నారు అమ్మ ఒడి, రైతు హస్తం, చేనేత కళ్ళు గీత కార్మికులకు, ఆటో రిక్షా, జీప్, వ్యాను యజమానులకు ఫీజు రియంబస్మేంట్ ఇలా అనేక కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకువెళ్ళారు అని అన్నారు అలాగే అర్హులకు రేషన్ కార్డు లు పించినిలు, ఇళ్ళ స్తలాలు, కిడ్నీ వ్యాది గస్తులకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు అని అన్నారు. దొడ్డి రమణ మాట్లాడుతూ...

దేశం లో ఏ ముఖ్యమంత్రి చేయనన్ని సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి అమలు చేసారు అని అన్నారు ప్రబుత్వనికి పూర్తి సహాయ సహకారాలను అందించాలని కాలనీ వాసులను ఆయని కోరారు అనంతరం 200 మందికి పండ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టిపూడి పరదేశి,రంభ నారాయణ మూర్తి, పైలా శ్రినివసురావు, దినిసేట్టి చిన్నారావు, తాటికొండ జగదీశ్, బలగా రామారావు, తాటికొండ అచ్చుత్,పిల్లిమహాలక్ష్మి నాయుడు,దేవరపు బాబురావు,బ్రమనాద్ రెడ్డి,కాకినాడ పెంటరావు,ములకలపల్లి ప్రసాద్, అండిబోయిన సన్నీ,సారిపిల్లి ఆనంద్ ప్రభ, గణేష్, సంతోష్, వార చైతన్య,ఇళ్ళ శివ,హరి,కడవ దేముడు,మనసకోటి,కడవల తాతా అబ్బాయి,సారిపిల్లి శ్రీను,మునగరాజు,ఒమ్మల అప్పలరాజు,కడవల రాజు,పోలవరపు మని,ఎల్లంకి చంద్ర శేకర్,పూడి సోముషేకర్,పోలవరుపు వాసు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---





జివియంసి పరిధిలో నిరంతరం ఎన్నో వందల భవన నిర్మాణాలు జరుగుచున్నాయి. భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ శాస్త్రీయ పద్ధతిలో చేపట్టేందుకు ప్రజా సహకారం అవసరమని జివియంసి కమిషనర్ డా.జి.సృజన అన్నారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డా.సన్యాసిరావు, విద్యుల్లత, వెంకటేశ్వరరావు, సిఎంఓహెచ్.శాస్త్రి, రాజు, రవి, ఎఎంఓహెచ్.డా.జయరాం, డిఇఇ, ఇతర అధికారులు మరియు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుండెల నిండా ప్రేమ, నిండు మనస్సుతో పథకాలు- సీఎం





శ్రీకాకుళం : గుండెల నిండా ప్రేమ, నిండు మనస్సుతో పథకాలను అమలుచేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మన పాలన - మీ సూచన పై శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ''రైతు భరోసా కేంద్రాల '' ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 10641 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేశామని చెప్పారు. దీంతో గ్రామాల్లో విప్లవాత్మకమైన మార్పును తీసుకువచ్చామని చెప్పారు. 61 శాతం జనాభా వ్యవసాయం పై ఆధారపడి ఉన్నారని, రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని సీఎం అన్నారు. మొదటి సంవత్సరం లోనే రైతు భరోసా ఇచ్చామని, పంట వేసినప్పటి నుండి పంట విక్రయించే వరకు అన్ని రకాలుగా ఆర్.బి.కె లు పనిచేస్తాయని తెలిపారు. రైతు శిక్షణా కేంద్రంగా కూడా పనిచేస్తుందని, ప్రభుత్వం ధ్రువీకరణ చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సరఫరా చేస్తుందని, రైతుల ఇంటి దగ్గర విత్తనాలు పంపిణీచేస్తామని తెలిపారు. కరోనా సమయంలో రూ.2200 కోట్లను ధరల స్థిరీకరణ నిధి నుండి చెల్లింపు చేశామని, 13 జిల్లాల్లో సమీకృత లాబ్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు. సియంఏపిపి(కాన్ఫిడెన్షియల్ మోనిటరింగ్ ఆఫ్ అగ్రికల్చర్ ప్రైసెస్ అండ్ ప్రొక్యూ రైమెంట్) ద్వారా అన్ని విషయాలు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. సంవత్సర కాలంలో పరిపాలన చిత్తశుద్ధితో జరిగిందని, అక్కచెల్లెమ్మల ముఖంపై కన్నీరు చూడకూడదు అనుకున్నానని, ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని ఆలోచించానని సీఎం పేర్కొన్నారు.దానికి అనుగుణంగా మేనిఫెస్టో 2 పేజీల్లో తయారు చేసామని, మేనిఫెస్టోలో వాగ్దానాలు 90 శాతం మేర అమలు చేసామని స్పష్టం చేశారు. 6 కోట్ల ప్రజల కోసం కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, మేనిఫెస్టోను అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో అమలుచేసిందని చెప్పారు. మ్యానిఫెస్టోలో 129 అంశాలలో 16 మాత్రమే ఇంకా అమలు చేయాల్సి ఉందని, గ్రామ వాలంటీర్లతో ప్రతీ ఇంటికి మేనిఫెస్టోను అందిస్తామని తెలిపారు. మొదటి సంవత్సరంలో 3.58 కోట్ల మందికి రూ.40,627 కోట్లను వివిధ పథకాలు, కార్యక్రమాల క్రింద లబ్ధి చేకూర్చామని, గుండెల నిండా ప్రేమ, నిండు మనస్సుతో పథకాలు అమలుచేశామని పేర్కొన్నారు.ఎక్కడ అవినీతికి తావులేకుండా చేసామని, గ్రామాల్లో ఏది కావాలన్న లంచం, వివక్ష, ఆలస్యం లేకుండా వ్యవస్థను అందుబాటులోకి తీసుకువాచ్చామని తెలిపారు. పారదర్శకంగా వ్యవస్థ పనిచేస్తుందని, గ్రామ సచివాలయంలో లబ్ధిదారుల జాబితాలను ప్రదర్శించడం జరుగుతుందని చెప్పారు. చిన్నారుల భవిష్యత్తు కోసం ఆలోచన చేస్తున్నామని, పేద విద్యార్థులు కూడా ఇంగ్లీషు మీడియం చదవాలనే ఆలోచన చేసినట్లు చెప్పారు. అలాగే ప్రజలు అందరికీ మంచి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో 1060 కొత్త 108, 104 వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. పోలీసులకు వారాంతర సెలవులను ప్రకటించామని, బడి,గుడి ప్రక్కన 43 వేల బెల్టుషాపులు గతంలో ఉండేవని, వాటన్నింటినీ తొలగించామని చెప్పారు. ప్రైవేటు దుకాణాలు ఉంటే బెల్టు షాపులు తొలగించడం కష్టమని ప్రైవేటు దుకాణాలు కూడా లేకుండా చేసామని అన్నారు. 33 శాతం దుకాణాలు తగ్గాయని, ఉదయం 11 నుండి రాత్రి 8 గంటలు వరకు మాత్రమే మద్యం దుకాణాలు తెరిచేలా ఆదేశాలు జారీచేసామన్నారు. సామాజిక న్యాయం చిత్తశుద్ధితో అన్ని కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. శాసనసభ స్పీకర్ పదవిని వెనుకబడిన వర్గానికి చెందిన తమ్మినేని సీతారాం కు ఇచ్చామని, ఎస్.సి, ఎస్.టి, బి.సి కమిషన్ లను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. రూ.6000 కోట్లు ఖర్చు చేస్తూ 29 లక్షల మందికి ఇళ్ల స్థలాలు జూలై 8న పంపిణీ చేయనున్నట్లు సీఎం వివరించారు. మగ్గం ఉన్న చేనేత కార్మికులకు, మత్స్యకారులలకు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం చేస్తున్నామని, అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాలు పేదల కోసం అమలుచేస్తున్నట్లు చెప్పారు. రానున్న సంవత్సరాల్లో దేవుడు దయతో ఇంకా బాగా పాలించాలని ఆశిస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు.

తొగారాంలో ఆర్.బి.కెను ప్రారంభించి అదే కేంద్రంలో వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 820 ఆర్ బికెలు ఏర్పాటుచేశామని, 73,500 క్వింటాల వివిధ విత్తనాలు పంపిణీ జరుగుతుందని చెప్పారు. రైతు భరోసా క్రింద 2020-21 సంవత్సరానికి 363912 మంది రైతులకు మొదటి విడతగా రూ.272.91 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఉద్యాన పంటల పై రూపొందించిన పుస్తకాలను, కరపత్రాలను, సభాపతి ఆవిష్కరించారు. కృషి విజ్ఞాన కేంద్రం రూపొందించిన పోస్టర్ ను విడుదల చేసారు. రైతులు 1800 425 3141 ఫోన్ చేసి పంటల వివరాలు పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.నివాస్, మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు డా.వి.వి. కృష్ణ మూర్తి, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు ఏ.ఈశ్వర రావు, ఉద్యానవన సహాయ సంచాలకులులు ఆర్.వి.వి.ప్రసాద్, పి.ఎల్.ప్రసాద్, ఏ.పి.ఎం.ఐ.పి అదనపు పథక సంచాలకులు టి.వి.వి.ప్రసాద్, మండల ప్రత్యేక అధికారి పద్మ, వ్యవసాయ శాఖ ఉప సంచాలకులు కె. రాబర్ట్ పాల్, సహాయ సంచాలకులు ఆర్.రవి ప్రకాష్, ఎల్.డి.ఎం జి.వి.బి.డి. హరి ప్రసాద్, డి.సి.సి.బి. ముఖ్య కార్యనిర్వహణాధికారి డి.సత్యనారాయణ, ఎ.పి.జి.వి.బి రీజనల్ మేనేజర్ రియాజ్, రాగోలు బ్రాంచి మేనేజర్ ఎం.వి.సత్యనారాయణ, గిరిజా శంకర్, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ కె.యు.పి. రమణి, జిల్లా బాలుర క్రికెట్ అధ్యక్షులు తమ్మినేని చిరంజీవి నాగ్, కృష్ణా పురం పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు బెండి గోవింద రావు, తొగారాం ఆదర్శ రైతు తమ్మినేని వేణుగోపాల రావు, తదితర అధికార, అనధికారులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తి, రైతుజనబాంధవుడు కొల్లి



### - నాగేశ్వరరావు ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి
### - సంతాప సభలో పలువురు వక్తలు

శ్రీకాకుళం: ఉద్యమ స్ఫూర్తి, రైతుజనబంధవుడు కొల్లి నాగేశ్వరరావు అని, సిద్ధాంతాలు, విలువలే శ్వాసగా, రైతు శ్రేయస్సు కోసం సుదీర్ఘ కాలం కష్టపడిన మార్కిస్ట్ యోధుడని ఆయన ఆశయ సాధన దిశగా పనిచేయడమే మనమిచ్చే నిజమైన నివాళి అని సీపీఐ జిల్లా కార్యదర్శి సనపల నర్సింహులు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చాపర సుందర్‌లాల్ లు అన్నారు. స్థానిక ఎన్ఆర్‌దాసరి క్రాంతిభవన్‌లో కొల్లి నాగేశ్వరరావు సంతాప సభను సుందర్‌లాల్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా కొల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ రైతాంగ నేత కొల్లి నాగేశ్వరరావు విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్ట్ భావజాలంతో పార్టీలోకి వచ్చారని, పార్టీలో ఎన్నో పదవులు అలంకరించిన ఆయన విధి నిర్వహణలో తనదైన ముద్రతో అందరి మన్ననలు అందుకున్నారని కొనియాడారు. విశాఖ ఉక్కు, మన హక్కు పోరాటంలోను, కమ్యూనిస్ట్ ఉధ్యమంలోను, చల్లపల్లి జమిందారు భూపోరాటంలో మంగళాపురం కూలీల పోరాటంకు మద్దతివ్వడంలో ఉజ్వలమైన సాయుధ రైతాంగ పోరాటంలోను ఆయన పాత్రను ప్రజలు ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటారని, పార్టీ పట్ల ఆయనకు ఉన్న అంకితభావం, ఆయన చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. ఆయనకు జిల్లాతో ప్రత్యేక అనుబంధం ఉందని, కంబిరిగాం భూపోరాటంలో రైతు పక్షపాతిగా జిల్లా ప్రజల మన్ననలు అందుకున్నారని, తోటపల్లి బ్యారేజీ కోసం ఆయన రైతాంగంతో కలిసి పోరాటాలు చేశారని, ఆయనకు ఏ బాధ్యత అప్పజెప్పినా దానికి పూర్తిస్థాయిలో న్యాయం చేసి పార్టీలో ఆయనకంటూ ఒక ప్రత్యేకమైన అధ్యయాన్ని సృష్టించారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించి బడుగు, బలహీనవర్గాలకు న్యాయం జరిగే విధంగా పోరాడటమే ఆయనకు మనమిచ్చే నివాళి అని అన్నారు. సుందర్‌లాల్ మాట్లాడుతూ రైతు శ్రేయస్సే దేశ శ్రేయస్సని, సమాజ శ్రేయస్సని భావించి తన సుదీర్ఘ పోరాటాన్ని తుది వరకు కొనసాగించిన మహనీయుడని తాడిత, పీడిత ప్రజల కోసం, సమసమాజ నిర్మాణాన్ని సధాకాంక్షించిన అలుపెరుగని పోరాటయోధుడు 'కొల్లి' అని ఆయన సేవలు కొనియాడారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు నిలబడిన మహొన్నత వ్యక్తిగా, నిరాడంబరత, నిష్కల్మత్వంతో ప్రజలలో చెరగని ముద్రవేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లండ వెంకటరావు, సీపీఐ శ్రీకాకుళం నియోజకవర్గ కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, ఏఐటీయుసీ జిల్లా గౌరవాధ్యక్షులు చిక్కాల గోవిందరావులు, కొల్లి చేసిన పోరాటాలు, ఉధ్యమస్ఫూర్తిపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టా ప్రభావతి, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు కూరంగి మన్మధరావు, సీపీఐ నాయకులు పెంకి కృష్ణ, ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్, లబ్బ జగ్గారావు, ఎ. రాములమ్మ, పలాస నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చాపర వేణు గోపాల్, డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి ఇల్లా కృష్ణంరాజు, ఏఐవైఎఫ్ నాయకులు కూరంగి గోపినాయుడు, అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మెట్ట లక్ష్మణమూర్తి, సీపీఐ కార్యకర్తలు, కొల్లి అభిమానులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

### ఇండియన్ నేవి సివిల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యములో
## ఉద్యోగ విరమణ చేయుచున్న పొమరశెట్టి గంగా లక్ష్మి నారాయణకు ఘన సన్మానం



విశాఖపట్నం: నేవల్ డాక్‌యార్డ్‌లో గత 41 సంవత్సరాలు గా ప్యాబ్రికేషన్ డిపార్ట్‌మెంట్‌లో వృత్తిరీత్యా అనేక సేవలు అందించి నేడు సూపర్ వైజర్‌గా ఉద్యోగ విరమణ చేయుచున్న పొమరశెట్టి గంగా లక్ష్మి నారాయణకి ఇండియన్ నేవి సివిల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యములో ఘనంగా సన్మానం ఐఎన్‌సిఇ యూనియన్ ఆఫీసు నందు జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ ప్రదాన కార్యదర్శి బి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఐఎన్‌టియుసి ట్రేడ్ యూనియన్ నాయకుడిగా షాపు కమిటీ మెంబరు స్దాయి నుండి ఈరోజు ఐఎన్‌సిఇ యూనియన్ ఉపాధ్యక్షుడుగా మరియు జిల్లా కేంద్ర గౌరి సంఘం ప్రధాన కార్యదర్శిగా, కళాకారుడిగా, బి.సి.నాయకుడిగా అనేక ఉన్నత పదవు అంకరించి ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా వారికి శుభాకాంక్షు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షు మాసా ప్రకాసరావుగారు, కోశాదికారి ఐ.వి.శంకర రావు, ఉపాధ్యక్షు జి.ఆదిమూర్తి, జాయింట్ సెక్రటరీ ఆర్.ఎస్.నాయుడు, కె.శ్రీధర్, బి.అప్ప రాజు, అసిస్టెంట్ సెక్రటరీ పి.రవి, బి.బోగేష్, వై.శేఖర్ తదితయి పాల్గొన్నారు.

# 50 లక్షలతో సేవా ప్రాజెక్టులకు ప్రతిపాదనలు : డా. సతీష్



బాలా ప్రసాద్‌కు అభినందనలు తెలుపుతున్న డా. సతీష్ బృందం

కాకినాడ : రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు 50 లక్షలతో రెండు కొత్త సేవా ప్రాజెక్టులకు ప్రతిపాదనలు రూపొందించి రోటరీ జోన్ కో ఆర్డినేటర్‌కు త్వరలో అందజేయనున్నట్లు క్లబ్ అధ్యక్షులు డా. సతీష్ ప్రకటించారు. క్లబ్ సభ్యులు బాలప్రసాద్ జన్మదిన సందర్భంగా జరిగిన ప్రత్యేక సమావేశంలో డా. సతీష్ కార్యవర్గం పుష్ప గుశ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ రోటరీ ప్రతిపాదించిన కొత్త శాశ్వత సేవా ప్రాజెక్టులకు క్లబ్ నిర్వహించేందుకు తాను మరియు క్లబ్ ఎలక్ట్ ప్రెసిడెంట్ పద్దరాజు ముందుకు వచ్చారని ఈ కొత్త ప్రాజెక్టులతో డేకేర్ తోపాటు రక్త దాన శిభిరాలు మరియు అవగాహనా కార్యక్రమాల నిర్వహణకు శ్రీకారం చుడతామన్నారు. క్లబ్ కోశాధికారి నల్లమిల్లి మాచారెడ్డి మాట్లాడుతూ లాక్‌డౌన్ సందర్భంగా క్లబ్ సభ్యులు భారీస్థాయిలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడమేకాక పిపిఇ కిట్‌లను కూడా అందజేసారని గుర్తుచేసారు. క్లబ్ ఆధ్వర్యంలో బద్దిరెడ్డి వెంకన్న భోజన సదుపాయాలు కల్పించగా తాను బిసెక్కట్లు ఇతర పౌష్టిక ఆహారాలను విధులు నిర్వహిస్తున్న పోలీసులకు అందజేయడం జరిగిందని చెప్పారు. బాలప్రసాద్ మాట్లాడుతూ సమాజ సేవచేయడమే రోటరీ ప్రధాన ఆశయమని అందువల్లే తానుకూడా ప్రింటర్ అసోసియేషన్ సంఘ అధ్యక్షుని హెూదాలో కమ్యునిటీ హాల్ ఏర్పాటుకు కృషిచేస్తున్నారని అదేవిధంగా ప్రింటిగ్ ప్రెస్‌లో ఉన్న కార్మికులకు నిత్యావసర వస్తువులను కూడా ఉచితంగా పంపిణీచేయడం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సత్తిరవిరెడ్డి, కార్య దర్శి అజయ్‌రెడ్డి, పద్దరాజు, నాని, హీరో కృష్ణారెడ్డి, లంకసాయిబాబు, వెత్సాఆనంద్ క్లబ్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో 3, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

### - ఇళ్ల పట్టాల కోసం పేదల భూమలు తీసుకుంటే సహించేదిలేదు
### - సీపీఐ జిల్లా సమితి సమావేశంలో తీర్మానించిన కార్యవర్గం

శ్రీకాకుళం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో 3, పట్టణ ప్రాంతాల్లో 2సెంట్లు కేటాయించాలని, ఇళ్ల స్థలాల కోసం పేదల సాగులో ఉన్న స్థలాలను తీసుకొని పంపిణీ చేయడం ఏమాత్రం సమంజసం కాదని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సీపీఐ జిల్లా సమితి సమావేశం తీర్మానించింది.

శనివారం స్థానిక ఎన్ఆర్‌దాసరి క్రాంతిభవన్‌లో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చాపర సుందర్‌లాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు 3సెంట్లు కేటాయించాలని, పట్టణ ప్రాంతాల్లో 2సెంట్లు కేటాయించాలని ప్రభుత్వానికి జూన్ 1,2 తేదీల్లో మండల తహశీల్దార్‌లకు, మున్సిపల్ కమిషనర్‌లకు, 3వ తేదీన జిల్లా కలెక్టర్‌కు దీనిపైన విజ్ఞాపన పత్రాలు అందివ్వాలని సమితి తీర్మానించింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సనపల నర్సింహులు మాట్లాడుతూ పేదల సాగులో ఉన్న డి పట్టా భూములకు కూడా రెండింతలు పరిహారం చెల్లించి భూములు తీసుకోవాలని ప్రభుత్వాలు చెబుతున్నా యంత్రాంగం స్పందించకుండా పేదల భూములను బలవంతంగా లాక్కుంటుందని అన్నారు.




సమితి సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి:

ఈ నే పథ్యంలో పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. లాక్‌డౌన్ నేపథ్యంలో ఎందరో కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని వారిని అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. వలస కూలీలు గ్రామాలకు చేరుకున్నారని, వారందరికీ ఉపాధిహామీ పథకంలో పని కల్పించి జాబ్‌కార్డులు అందజేయాలని కోరారు. ప్రజా సమస్యలపై గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారంలో ముందుండాలని సీపీఐ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో వైద్యం

## - పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు




విశాఖపట్నం : ముఖ్యమంత్రి పథకాలతో పేద బడుగు బలహీన వర్గాల వారి అందరికీ వైద్యం అందుబాటులోనికి వచ్చిందని పర్యాటకశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మన పాలన - మీ సూచన కార్యక్రమంలో శుక్రవారం వి ఎం ఆర్ డి ఎ చిల్డ్రన్స్ ఎరీనా లో నిర్వహించిన వైద్య ఆరోగ్య రంగంపై సదస్సులో ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల వారికి తక్షణ వైద్యం

అందుబాటులోనికి తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనని మంత్రి తెలిపారు. ఆశా కార్యకర్తలకు గౌరవ వేతనం 10 వేలకు పెంపు, 1260 గ్రేడ్-3 విలేజ్ హెల్త్ వర్కర్స్ నియామకం చేశారన్నారు. జిల్లా ఆసుపత్రులు పి హెచ్ సి, సి హెచ్ సి ల అభివృద్ధికి ఆరు వేల కోట్లు మంజూరు చేశారని 108,104 పునరుద్ధరణ జరిగిందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. తిరుపతిరావు, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. డి.భాస్కర్, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ పి.సుధాకర్, ఆసుపత్రుల జిల్లా కోఆర్డినేటర్ డా. నాయక్, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. అర్జున్ ఈ సంవత్సర కాలంలో తమ పరిధిలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని గూర్చి వివరించారు. కేజీహెచ్ పూర్వ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. ఆదినారాయణ, వైద్య ఆరోగ్య శాఖ పూర్వ డైరెక్టర్ డాక్టర్ శాంతారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి గత సంవత్సర కాలంలో ప్రజలకు వైద్య పరంగా సుపరిపాలన అందజేశారని చెప్పారు. ప్రభుత్వ అధికారులు, పోలీస్, శానిటేషన్ సిబ్బంది అండగా వైద్యులు, వైద్య సిబ్బంది కరోనా ను నిలువరించడంలో విజయం సాధించారన్నారు. గిరిజన ప్రాంతాలలో మరింత మెరుగైన వైద్యాన్ని ప్రజల వద్దకు తీసుకు వెళ్లేందుకు

సూచనలు సలహాలు ఇచ్చారు.

జీవీఎంసీ కమిషనర్ జి సృజన మాట్లాడుతూ నగర పారిశుధ్యం, కరోనా ను ఎదుర్కొనేందుకు చేస్తున్న కృషి గూర్చి వివరించారు. జిల్లా పంచాయతీ అధికారి ఆర్. గోవిందరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పారిశుద్యం, కరోనా పై అవగాహన కు చేపట్టిన కార్యక్రమాలపై తెలియజేశారు. ఈ సదస్సులో వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు, అనకాపల్లి, అరకు పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి.సత్యవతి, జి.మాధవి, శాసనసభ్యులు జి. అమరనాథ్, ఏ. అదీప్ రాజు, తిప్పల నాగిరెడ్డి, శెట్టి ఫల్గుణ, డిసిసిబి చైర్మన్ యు. సుకుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.




అర్చకులకు ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం రూ5,000లు అందించటంలో

# విశాఖ శ్రీ శారదాపీఠం చేసిన కృషి మరువలేనిది

### విశాఖ కేంద్ర బ్రాహ్మణ అర్చక పురోహిత సేవా సమైఖ్య సంఘం



విశాఖపట్నం : కరోన వైరస్ మహమ్మారి లాక్ డౌన్ వలన ఆపత్కాల పరిస్థితుల్లో ప్రైవేటు దేవాలయ అర్చకులకు ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం రూ5,000లు అందించటంలో విశాఖ శ్రీ శారదాపీఠం చేసిన కృషి మరువలేనిదని విశాఖ కేంద్ర బ్రాహ్మణ అర్చక పురోహిత సేవా సమైఖ్య సంఘం పేర్కొంది.

ఈ రోజు శుక్రవారం నాడు సాయంత్రం విశాఖ శ్రీ శారదాపీఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారిని మరియు ఉత్తరపీఠా ధిపతులు శ్రీ స్వాత్మా నందేంద్ర సరస్వతీ స్వామివారిని ప్రతినిధులు, సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివార్ల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారం చూపించటం తమకు ఎంతో ఆనందంగా ఉన్నదన్నారు. రానున్న రోజులో బ్రాహ్మణు లందరు లోకకళ్యాణార్థం చేపట్టే ఎటువంటి కార్యక్రమానికైన పీఠం వెంట ఉంటామని స్వామివారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ కేంద్ర

బ్రాహ్మణ అర్చక పురోహిత సేవా సమైఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నెమ్మలూరి వెంకట్రామ శివగణేష్ శర్మ, ఉపాధ్యక్షులు డి. కార్తికేయ శివాచార్య, ప్రధాన కార్యదర్శి ఎ.రామమూర్తి శర్మ, కార్యదర్శి బి.కైలాసపతి శివాచార్య, ముఖ్య సలహాదారు ఎ. కాళిదాసు మరియు కార్యవర్గ సభ్యులతో పాటుగా ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫ్రంట్ చైర్మన్ డా హెచ్.సుదర్శన శర్మ, జాతీయ అధ్యక్షుడు వై.

రామనరసింహం మరియు పెద్ద సంఖ్యలో బ్రాహ్మణులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో సీఎం జగన్ చరిత్ర సృష్టించారు..

### పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్




విశాఖపట్నం: ఏడాది పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చరిత్ర సృష్టించారని పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 90 శాతం తొలి ఏడాదిలోనే నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా విశాఖ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహాలకు మంత్రి అవంతి పూల మాలలు వేసి నివాళర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, సిటీ అధ్యక్షుడు వంశీ కృష్ణ శ్రీనివాస్, నార్త్ ఇన్ ఛార్జి కెకె రాజు, మాజీ ఎమ్మెల్యేలు రెహమాన్, కుంభా రవిబాబు, మహిళా విభాగం అధ్యక్షురాలు గరికిన గౌరి, కొయ్యా ప్రసాద రెడ్డి, శ్రీధర్రెడ్డి, కోలా గురువులు పాల్గొన్నారు. **వినూత్న పాలనతో చెరగని ముద్ర..** మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏడాది కాలంలోనే వినూత్నమైన పాలనతో ప్రజల్లో సీఎం జగన్ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ్ పథకాలు ఆంధ్రప్రదేశ్లోనే అమలు జరిగాయని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు. సీఎం జగన్ చేస్తోన్న సుపరిపాలన చూసి ప్రతిపక్ష నేత చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ ఓర్వలేకపోతున్నారని.. కుట్రలు, కుతంత్రాలతో రాష్ట్రాభివృద్ధికి అడ్డుపడుతున్నారని నిప్పులు చెరిగారు. ఎన్నికుట్రలు చేసినా సీఎం జగన్ సంకల్పాన్ని టీడీపీ అడ్డుకోలేదన్నారు.**టీడీపీ నేతలకు సవాల్..** పాడేరులో మెడికల్ కళాశాల ఏర్పాటుకు సీఎం జగన్ నిధులు కూడా కేటాయించారని మంత్రి అవంతి తెలిపారు. అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందేలా మూడు రాజధానుల ప్రకటన చేశారని చెప్పారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా 80 శాతానికి పైగా సీట్లు, 50 శాతం ఓట్లు వైఎస్సార్ సీపీ సాధించిందని పేర్కొన్నారు. విశాఖ భూ కబ్జాపై టీడీపీ నేతల ఆరోపణలను అవంతి శ్రీనివాస్ ఖండించారు. ఏడాది పాలనలో భూకబ్జా జరిగిందని నిరూపిస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని.. కష్టించి పనిచేసిన కార్యకర్తలకు త్వరలోనే పదవులు ఇస్తామని ఆయన తెలిపారు.

# 45 మంది పోలీసులు కోలుకున్నారు

### డీజీపీ గౌతమ్ సవాంగ్ వెల్లడి



అమరావతి: ఏపీలో కరోనా బారిన పడిన 45 మంది పోలీసులు పూర్తిగా కోలుకున్నట్లు డీజీపీ డి.గౌతమ్ సవాంగ్ చెప్పారు. లాక్డౌన్లో ఏపీ పోలీస్ పాత్రపై మీడియాకు ఆయన శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. డీజీపీ ఇంకా ఏమన్నారంటే.. పోలీస్ సిబ్బందికి కావాల్సిన మాస్క్లు, గ్లౌజులు, శానిటైజర్లు అందిస్తూ, రెడ్జోన్లలో విధులు నిర్వహిస్తున్న వారికి పీపీఈ కిట్లను అందించాం.

55 ఏళ్ల పైబడిన వారిని, ఆరోగ్య సమస్యలున్న సిబ్బందిని క్షేత్రస్థాయి విధులకు దూరంగా ఉంచాం. రాష్ట్రంలో కోవిడ్ విధులు నిర్వహిస్తున్న 45 మంది పోలీస్ సిబ్బందికి కరోనా వైరస్ లక్షణాలు బయటపడంతో వారికి వైద్య చికిత్సలు అందించి కోలుకునేలా చేశాం. తగిన జాగ్రత్తల వల్ల గత రెండు వారాలుగా పోలీసు సిబ్బంది ఎవరికీ వైరస్ సోకలేదు.






# వైద్య ఆరోగ్యశాఖ పై మన పాలన- మీసూచన

### రాబోయే నాలుగు సంవత్సరాల్లో మరింత చేరువలో శాఖను ఉంచే విధంగా ముఖ్యమంత్రి వివిధ సూచనలు





కాకినాడ : క్యాంప్ కార్యాలయం నుండి శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ పై మన పాలన- మీసూచన క్రింద మేధోమధన సదస్సును మంత్రులు, జిల్లాకలక్టర్లు, వైద్యాధికారులతో నిర్వహించారు. ఈ సదస్సులో వైద్య ఆరోగ్య శాఖ గత సంవత్సరంలో సాధించిన ప్రగతి గురించి రాబోయే నాలుగు సంవత్సరాల్లో మరింత చేరువలో శాఖను ఉంచే విధంగా ముఖ్యమంత్రి వివిధ సూచనలను చేశారు. జిల్లా కలక్టర్ కార్యాలయం నుండి విడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి , రెవెన్యూ శాఖా మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్, జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి, డియంహెచ్ఓ డా. బి.సత్యసుశీల, ఐసిడిఎస్ పిడి సుఖజీవన్ బాబు, సిపిఓ రత్నబాబు, ఆరోగ్య కోఆర్డినేటర్ డా. కిషోర్, ఆరోగ్య లబ్దిదారులు, ఆరోగ్య శాఖాధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి తాడేపల్లి కార్యాలయం నుండి తూర్పు గోదావరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఐసిడిఎస్ ప్రోజెక్ట్ సంబంధించి అడ్డతీగల మండలం కోనలోవ గ్రామానికి చెందిన అంగన్ వాడీ టీచర్ కంచెం సత్యవాణి ముఖ్యమంత్రితో ముఖాముఖిలో మాట్లాడారు.

ఈ సందర్భంగా శ్రీమతికె.సత్యవాణి మాట్లాడుతూ తాను గత 15 సంవత్సరాల నుండి అడ్డతీగల మండలంలో అంగన్ వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన క్రొత్త పథకాలు పిల్లలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. డా.వైయస్ఆర్ సంపూర్ణ ఆరోగ్య పోషణ పథకం క్రింద గర్భిణీలకు అందించే పౌష్టికాహారం ఎంతగానో ప్రయోజనకరంగా ఉందన్నారు.

ఈ పౌష్టికాహారం ద్వారా గర్భిణీలకు సుఖ ప్రసవం జరగడంతో పాటు పుట్టిన బిడ్డలు ఆరోగ్యంగా ఉంటున్నారన్నారు. అదే విధంగా గత ఏడాది కాలంలో గర్భిణీ, మాతృ, శిశు మరణాలు చాలా వరకు తగ్గాయన్నారు. అదే విధంగా ఆరు నెలల నుండి 3 సంవత్సరాల వరకు పిల్లలకు అందించే పౌష్టికాహారం పిల్లలకు సక్రమంగా అందుతుందన్నారు. కరోన లాక్ డౌన్ క్లిష్ట సమయంలో ఏజెన్సీ ప్రాంతంలో పనులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంలో మా ప్రాంత ఎంఎల్ఏ శ్రీమతి నాగులాపల్లి ధనలక్ష్మి, డిసిసిబి ఛైర్మన్ అనంత ఉదయ భాస్కర్ ఇంటింటికి నిత్యావసర వస్తువులు ఇచ్చి ప్రజలను ఆదుకున్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అంగన్ వాడీ భవన కేంద్రాల కొరత ఎక్కవగా ఉన్నదని, కాబట్టి సొంత భవనాలను ఏర్పాటు చేస్తే బాగుటుందని ఆమె తెలిపారు. గత సంవత్సరం అప్పటి ఐటిడిఏ పిఓ నిషాంత్ కుమార్ తన అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి అద్దె భవనం స్ధానే సొంత భవనం నిర్మించుటకు స్ధలం కేటాయించారని, భవన నిర్మాణానికి 10 లక్షల 50 వేల రూపాయలు గ్రాంట్ మంజూరు చేశారని, ప్రస్తుతం ఆ భవనం నిర్మాణం పూర్తి కాపచ్చిందన్నారు.దివంగత ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తన తండ్రికి రెండు సార్లు గుండె చికిత్స చేయవల్సి వచ్చిందని ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ క్రింద నిధులు విడదల చేయడం వలన శస్త్ర చికిత్స చేయించడం జరిగిందన్నారు, అదే విధంగా తన సోదరి కుమారునికి ఊపిరితిత్తుల సమస్య వస్తే 90 వేల రూపాయలు సియం రిలీఫ్ ఫండ్ క్రింద దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మంజూరు చేశారని ఆమె తెలిపారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com